మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి

ఆదివారం 23 జూన్ 2024 పేజీలు 8

## అంబేద్కర్ స్ఫూర్తితో తెలంగాణ రాష్ట్రాన్ని

# అభివృద్ధి పథంలో నడిపిస్తాం

- సమాజంలో గౌరవం, ఆర్థిక స్వావలంబన సాధించడం విద్యతోనే సాధ్యం
- నాణ్యమైన విద్యను అందించి ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం పెంచండి
- వనపర్తి నియోజకవర్గంలో అన్ని గ్రామాల్లో మౌలిక వసతులు కల్పిస్తాం
- రాష్ట్ర ఎక్సైజ్, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి, వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి



**వనపర్తి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డా. బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా నడుచుకుంటూ స్ఫూర్తిని పొందాలని రాష్ట్ర ఆబ్కారీ, సాంస్కృతిక పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పిలుపునిచ్చారు. శనివారం ఉదయం పెబ్బేరు మండలం సుగూరు గ్రామంలో డా. బి.ఆర్ అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని స్థానిక శాసన సభ్యులు తూడి మేఘారెడ్డి తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అంబేద్కర్‌ను చూస్తూ వారి ఆశయ సాధన కొరకు స్ఫూర్తి పొందాలని ప్రజలకు సూచించారు. సమాజంలో గౌరవం, ఆర్థిక స్వావలంబన సాధించడానికి విద్య ఒక్కటే మార్గమని చెప్పారు. పేదవారు సైతం ప్రైవేట్ స్కూల్‌లో పిల్లలను చదివించి లక్షల రూపాయలు దారపోస్తూ ఆర్థికంగా నష్టపోతున్నారని అన్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో నాణ్యమైన ఉపాద్యాయులు లేక నాణ్యమైన విద్య ఉండదని, అదే ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన ఉపాధ్యాయులు ఉంటారన్నారు. పాఠశాలలకు అన్ని మౌలిక సదుపాయాలు సైతం సమకూర్చినందున తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివించి గొప్ప వారిని చేయాలని సూచించారు. అనంతరం స్థానిక శాసన సభ్యులు తూడి మేఘారెడ్డి మాట్లాడుతూ భావి తరాలకు ఏం కావాలో, ఏఏ అవసరాలు ఉంటాయి అనేది అంబేద్కర్ ఆ రోజుల్లోనే తెలుసుకొని దానికి అనుగుణంగా రాజ్యాంగం రాశారని కొనియాడారు. సుగురు గ్రామంలో అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరించుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. గ్రామానికి అవసరమైన మౌళిక వసతులు, నల్లవాగు చెరువు కట్ట పనులు, ఇతర సమస్యలు ఒక్కొక్కటిగా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అంతకు ముందు జాతీయ రహదారి 44 నుండి వెంకటాపూర్ వెళ్ళే రహదారి వయా బునియాదిపూర్ హైలెవల్ వంతెనను మంత్రి శాసన సభ్యులు తూడి మేఘారెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సం గంగ్వార్ ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి ప్రారంభోత్సవం చేశారు. రూ. 2.40 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించిన ఈ వంతెన జాతీయ రహదారి నుండి 3/8 నుండి 3/10 మధ్యలో నిర్మించారు. జాతీయ రహదారి నుండి సూగురు, వెంకటాపూరు గ్రామాలకు వెళ్లేందుకు



మిగతా 2లో

# ప్రభుత్వం మొద్దునిద్రలో ఉంది

- ఆదివాసి మహిళ ఈశ్వరమ్మను పరామర్శించిన మాజీ మంత్రులు
- లేడీ డాక్టర్ పర్యవేక్షణలో మెరుగైన వైద్యం అందించాలి
- బాదితకుటుంబానికి 50 లక్షల ఎక్స్‌గ్రేషియా అందించాలి
- మాజీ మంత్రులు సత్యవతి రాథోడ్, సబితా ఇంద్రారెడ్డి



**నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్:** నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ నియోజకవర్గంలోని మొల చింతపల్లి గ్రామంలో పాశవిక ఘటనలో గాయపడ్డ ఆదివాసి ఈశ్వరమ్మను టిఆర్ఎస్ పార్టీ మాజీ మంత్రులు సత్యవతి రాథోడ్ ,సబితా ఇంద్రారెడ్డిలో శనివారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో పరామర్శించారు ఆమెకు భరోసా కల్పించారు అదేవిధంగా ఆమెకు అందుతున్న వైద్య సేవలపై వివరాలను అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా మాజీ మంత్రులు మాట్లాడుతూ ఈశ్వరమ్మకు మెరుగైన వైద్యం అందించేందుకు హైదరాబాదులోని కార్పొరేట్ ఆసుపత్రికి తరలించాలని జిల్లా కలెక్టరుకు ఫోన్ ద్వారా సూచించారు ఇలాంటి దారుణ ఘటన జరగడం దురదృష్టకరమని అన్నారు కళ్ళు తెరుచుకొని పనిచేయాల్సిన ప్రభుత్వం కళ్ళు మూసుకుని పనిచేస్తుందని ఈ ఘటన ద్వారా తెలుస్తుందన్నారు ఈశ్వరమ్మ పై జరిగిన దాడిని మాటల్లో చెప్పలేని విధంగా ప్రజలకు చూపలేని రీతిలో నీచంగా క్రూర మృగంలా ప్రవర్తించారని చాలా బాధాకరమని

మిగతా 2లో

# రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- రైతు రుణమాఫీపై కేబినెట్ నిర్ణయం హర్షనీయం
- అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ



**అచ్చంపేట అర్బన్ మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం నిర్వహించిన కేబినెట్ సమావేశంలో రైతులకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ అమలుపై నిర్ణయం తీసుకోవడం హర్షించదగ్గ విషయం అని అచ్చంపేట ఎమ్మెల్యే డీసీసీ అధ్యక్షుడు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అన్నారు శనివారం అచ్చంపేట పట్టణంలోని ప్రజా భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ మాట ఇస్తే నిలబెట్టుకునే పార్టీ కాంగ్రెస్ అని తెలంగాణ ఇస్తానన్న హామీని ఏఐసీసీ అగ్రనేత సోనియాగాంధీ నిలబెట్టుకున్నారని గుర్తు చేశారు 2022 మే 6న వరంగల్ రైతు డిక్లరేషన్‌లో రెండు లక్షల రైతు రుణమాఫీ చేస్తామని రాహుల్ గాంధీ హామీ ఇచ్చారు ఇచ్చిన మాటకు కట్టుబడి రాష్ట్ర ప్రభుత్వం రుణమాఫీకి సిద్ధమైంది రైతు రుణమాఫీ కోసం దాదాపు 31 వేల కోట్లు అవసరమని తెలిపారు రైతుల మెచ్చిన నాయకుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని కొనియాడారు రైతు సంక్షేమం కోసం కృషి చేసే ప్రభుత్వం తమదని చెప్పుకొచ్చారు పదేళ్లలో కేసీఆర్ చేసిన రుణమాఫీ కేవలం 28 వేల కోట్లు మాత్రమే అని అధికారంలోకి వచ్చిన 8 నెలల్లోనే తాము రుణమాఫీ చేశామన్నారు. పారదర్శకంగా రైతు భరోసా పథకాన్ని అమలు చేస్తామని హామీ ఇచ్చారు. రైతు భరోసా అమలుపై మంత్రివర్గ ఉపసంఘాన్ని నియమించినట్లు తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి రైతు భరోసా అందజేస్తామని హామీ ఇచ్చారు రానున్న రోజుల్లో రైతులకు గిట్టుబాటు ధరతో పాటు రైతులకు కావలసిన ఎరువులు విత్తనాలు అందుబాటులో ఉంచుతామని తెలిపారు కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపాల్ రెడ్డి. మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ గార్లపాటి శ్రీనివాసులు, మాధవరెడ్డి ,అంతటి మల్లేష్. కాశన్న యాదవ్ ,రాంప్రసాద్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## బాధిత కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలుగా

# అండగా ఉంటుంది

- ఆదివాసీ బాధిత మహిళను పరామర్శించిన మంత్రి
- రూ. 2 లక్షల ఆర్థిక సహాయం ప్రకటించిన మంత్రి
- వారి పిల్లల చదువుల బాధ్యతను ప్రభుత్వమే చూసుకుంటుందని భరోసానిచ్చిన మంత్రి
- ఇలాంటి దాడులకు పాల్పడే వారిని ఉపేక్షించేది లేదు
- నిందితులకు కఠిన శిక్ష పడేలా చర్యలు తీసుకుంటాం: మంత్రి జూపల్లి



**నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** నాగర్‌కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మొలచింతలపల్లి తాండకు చెందిన ఆదివాసీ బాధిత మహిళను ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పరామర్శించారు. ఇటువంటి ఘటన బాధాకరమన్నారు. ప్రభుత్వం అన్ని విధాల అండగా ఉంటుందని, ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భరోసానిచ్చారు. బాధిత మహిళ ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ చెంచు మహిళపై జరిగిన దాష్టీకాన్ని హేయమైన ఆటవిక చర్యగా అభివర్ణించారు. నలుగురు వ్యక్తులు

మిగతా 2లో

## అభివృద్ధి పథంలో నడిపిస్తాం

(మొదటిపేజీ తరువాయి)



సౌకర్యం కలిగింది. ఫ్లడ్ డ్యామేజ్ పథకం కింద వంతెనను రోడ్లు భవనాలు శాఖ నిర్మాణం చేసింది. అంతకుముందు పెబ్బేరు మండల అభివృద్ధి కార్యాలయంలో 40 మంది లబ్ధిదారులకుకళ్యాణ లక్ష్మి,షాదిముబారక్ చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పెబ్బేరు ఎంపిపి శైలజ, జడ్పీటీసీ పద్మా వెంకటేష్, ఎంపిపి భర్త కురుమూర్తి, సూగూరు మాజీ సర్పంచ్ వెంకటస్వామి, కొత్త సూగూరు గ్రామ మాజీ సర్పంచ్ వెంకటేష్, ఇతర ప్రజాప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

## ప్రభుత్వం మొద్దునిద్రలో ఉంది

(మొదటిపేజీ తరువాయి)

ఘటనపై ఆవేదన చెందారు తెలంగాణ రాష్ట్రంలో ఆడబిడ్డలు బ్రతకాలేని పరిస్థితిలో ఉందని గత కొన్ని రోజులుగా జరుగుతున్న సంఘటనలు చూస్తే ప్రభుత్వం నిద్రమత్తులో ఉండి తూతూ మంత్రంగా స్పందించి ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం దారుణం అన్నారు రాష్ట్రాన్ని రావణకాష్టగా మారుస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిపాలన కొనసాగిస్తున్నారని దుయ్యబట్టారు రాష్ట్రంలో ప్రజాపాలన కాదు రాక్షస పాలన నడుస్తుందని జరిగిన దాడిని బట్టి తెలుస్తుంది అన్నారు దాడి జరిగిన తర్వాత కూడా ఆ మహిళకు వైద్యం అందించే విషయంలో ప్రభుత్వం ,వైద్యులు ,విఫలమైందని తక్షణమే ఆ మహిళను కార్పొరేట్ ఆసుపత్రికి తరలించి మెరుగైన చికిత్స అందజేయాలని డిమాండ్ చేశారు బాధిత కుటుంబానికి 50 లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియాఅంద జేయాలని డిమాండ్ చేశారు టిఆర్ఎస్ పార్టీ తరఫున ఒక లక్ష యాభైవేల రూపాయల తక్షిణం ఆర్థిక సాయం అందజేశారు మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ దాడి చేసిన నిందితులకు పోలీస్ స్టేషన్లో కొత్తఅల్లుడికి మర్యాదలు చేస్తున్నట్టు మర్యాద చేస్తూ వారిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం దారుణం అన్నారు రాష్ట్ర ప్రభుత్వం బాదిత కుటుంబానికి భరోసా కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు. మాజి యం.ఎల్.ఏ మర్రి జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ ఈ ఘటన ను పార్టీలకు అతీతంగా చూడాలని దోషులుగా ఎవరున్నా గాని బాదిత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు వీరితో పాటు బిఆర్ యస్ జిల్లా అద్యక్షుడు అచ్చం పేట్ మాజి యం.ఎల్.ఏ గువ్వల బాల్ రాజ్ కొల్లాపూర్ మాజీ యం .ఎల్.ఏ బీరం హర్ష వర్ధన్ రెడ్డి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## అండగా ఉంటుంది

(మొదటిపేజీ తరువాయి)

బాధిత మహిళలపై పాశవికంగా దాడిచేసి అమానవీయంగా ప్రవర్తించారని పేర్కొన్నారు. నిందితులకు కఠినమైన శిక్ష పడేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ పాశవిక ఘటన జరిగిన వెంటనే స్పందించామని.. జిల్లా ఎస్పీతో పాటు ఇతర పోలీసు అధికారులకు ఫోన్ చేసి... నిందితులను అరెస్ట్ చేసి కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు వివరించారు. నిందితులను ఇప్పటికే పోలీసులు అరెస్ట్ చేశారన్నారు. ఇలాంటి దాడులకు పాల్పడిన వారిని ఊపేక్షించేది లేదని, నిందితులకు కఠిన శిక్ష పడేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని, రూ. 2 లక్షల ఆర్థిక సహాయం ప్రకటించారు. వారి ముగ్గురు ఆడపిల్లలకు రెసిడెన్షియల్ స్కూల్ లో విద్యను అందిస్తామని చెప్పారు. కుటుంబంపై ఆర్థిక భారం పడకుండా చూస్తామని, వారి కాళ్లపై వారు నిలబడేలా ప్రభుత్వం అండదండగా ఉంటుందని వెల్లడించారు.

## కలెక్టర్‌ను సన్మానించిన బంజారా గిరిజన విద్యార్థి సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు శివ నాయక్

**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్** : జిల్లా నూతన కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన కలెక్టర్ ఆదర్శ్ సురభి ని శనివారం బంజారా గిరిజన విద్యార్థి సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు శివ నాయక్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. వనపర్తి జిల్లాలో ఉన్నా విద్యాసంస్థలో జరుగుతున్న అన్యాయాలను గిరిజన ఆశ్రమపాఠశాలలపై దృష్టి పెట్టాలని, నియోజకవర్గాలలో ఉన్న సమస్యలు వాటి పరిష్కార మార్గాలపై విద్య, వైద్యం, అభివృద్ధిపై దృష్టి పెట్టాలని అన్నారు. నియోజకవర్గ అభివృద్ధికై మెరుగైన అభివృద్ధి బాటలో ఉండాలని సహాయ పడాలని కలెక్టర్ ను కోరారు. వీరితో పాటు పలువురు నాయకులు సంతోష్ నాయక్, రాకేష్ నాయక్, సంతోష్ నాయక్ పాల్గొన్నారు.



# పెండింగ్ కేసులు సత్వరం పరిష్కరించాలి

### - హైకోర్టు న్యాయమూర్తి, నాగర్‌కర్నూల్ జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జి జస్టిస్ యం.జి.ప్రియదర్శని






**నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్:** కేసుల సత్వర పరిష్కారానికి న్యాయమూర్తులు చొరవ చూపాలని హైకోర్టు న్యాయమూర్తి, నాగర్‌కర్నూల్ జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జి జస్టిస్ యం.జి ప్రియదర్శిని అన్నారు. జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జిగా నియామక మైన తర్వాత ఆమె మొదటిసారి, హైకోర్టు న్యాయమూర్తి టీ మాధవి దేవితో కలిసి శనివారం నాగర్‌కర్నూల్ కోర్టుకు వచ్చారు. ఈసందర్భంగా పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి.రాజేష్‌బాబు, కలెక్టర్ బదావత్ సంతోష్, జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్‌లు పుష్పగుచ్ఛం అందజేసినార. అనంతరం వేద పండితులుపూర్ణకుంభంతో స్వాగతం పలికారు. హైకోర్టు ఇరువురు న్యాయమూర్తులు కోర్టు ప్రాంగణంలో మొక్కలు నాటారు. జిల్లా కోర్టు హాల్‌లో జిల్లా జ్యుడీషరీ హాల్, డిజిటల్ గ్రంథాలయం, మహిళా బార్ అసోసియేషన్ ఛాంబర్, వీడియో కాన్ఫరెన్స్ చాంబర్, జిల్లా కోర్టు ప్రాంగణంలో క్యాంటీన్‌ను వారు ప్రారంభించారు. తర్వాత జిల్లాలోని అన్ని కోర్టుల న్యాయమూర్తులతో పెండింగ్ కేసుల సత్వర పరిష్కారం తదితర అంశాలపై సమావేశమయ్యారు. కేసులను సత్వరమే పరిష్కరించాలని ఆమె చెప్పారు. ఆయా కోర్టుల్లో ఉన్న సమస్యలపై ఆమె జిల్లా కోర్టుల న్యాయమూర్తులతో సమీక్షించారు. హైకోర్టు జిల్లా జడ్జి ఎంజి ప్రియదర్శిని మాట్లాడుతూ నాగర్‌కర్నూల్ జిల్లా కోర్టులో వివిధ ప్రారంభోత్సవాలు చేయడం ఆనందాన్ని కలిగించిందని, జిల్లాలో 14 వేల కేసులు పెండింగ్లో ఉన్నాయని వీటిలో రాజీ అవ్వదగ్గ కేసులను నేషనల్ లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించుకునేందుకు అధికారులందరూ సమన్వయంతో పని చేయాలని కోరారు. రాజీ అవ్వదగ్గ కేసులైనటువంటి సివిల్, మోటార్ వెహికల్స్, భార్యాభర్తల కేసులు, భాగ పరిష్కారాల కేసులు, తదితర కేసులు అన్నీ కూడా ఇరుపక్షాలు రాజీ కుదరడం ద్వారా ఇద్దరు గెలిచినవారు అవుతారని లేదంటే దీర్ఘకాలం వేచి చూడాల్సి వస్తుందని వచ్చిన తీర్పు కూడా మనకు సంతోషాన్ని ఇవ్వలేదని కావున రాజీమార్గం ద్వారా కేసులు పరిష్కరించుకునేందుకు ప్రజలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. జిల్లా జడ్జి జిల్లాలోని ఫాస్ట్ ట్రాక్ కోర్టు కు అధికారులను కేటాయించాలని హైకోర్టు జడ్జ్ మరియు అడ్మినిస్ట్రేటివ్ జడ్జ్ ఎం జి ప్రియదర్శిని దృష్టికి తీసుకువచ్చారు. దీనికి ఆమె సానుకూలంగా స్పందించారు. హైకోర్ట్ జడ్జ్, మాధవి దేవి మాట్లాడుతూ నాగర్‌కర్నూల్ జిల్లా మహిళగా,జిల్లాలో మొట్టమొదటి మహిళా అడ్వకేట్ గా పనిచేసిన అనుభవాన్ని సభాముఖంగా పంచుకున్నారు. ప్రపంచాన్ని అతలాకుతలం చేసిన కోవిడ్ మనకు గుణపాఠం నేర్పిందని దాని నుండి స్ఫూర్తి పొంది డిజిటల్ ప్లాట్ ఫారం ద్వారా కేసుల పరిష్కారం దిశగా అడుగులు వేశామని, న్యాయవాదులు ఈ లైబ్రరీ సదుపాయాన్ని ఉపయోగించుకోవాలని, జిల్లా మహిళగా అడ్మినిస్ట్రేటివ్ జడ్జ్ అయిన జస్టిస్ ప్రియదర్శిని మేడం దృష్టికొచ్చిన జిల్లా సమస్యలను పరిష్కరిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం జిల్లా జడ్జ్ న్యాయవాదులు శాలువ మో మెంటోల తోసత్కరించారు. ఈ కార్యక్రమంలో నాగర్కర్నూల్ జిల్లా డిస్టిక్ బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రాధాకృష్ణ, హైకోర్టు బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రవీందర్ రెడ్డి, బార్ అసోసియేషన్ మెంబర్ హనుమంత్ రెడ్డి, న్యాయవాదులు పోలీసు అధికారులు కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సొంత ఖర్చులతో గ్రామానికి స్వాగత బోర్డు ఏర్పాటు

### - రాఘవేందర్ నాయక్ పనితీరు పట్ల కృతజ్ఞతలు తెలిపిన తండావాసులు



**రాజాపూర్, మేజర్‌న్యూస్:** సింగమ్మగూడ గ్రామపంచాయతీలో నిరుపేదల వివాహాలకు తన వంతు సహాయం చేస్తున్న యువ నాయకులు రాఘవేందర్ నాయక్ తన సేవా కార్యక్రమాల్లో భాగంగా శనివారం గ్రామానికి స్వాగత బోర్డును ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చారు. రాజాపూర్ మండలంలోని సింగమ్మగూడ తాండ గ్రామపంచాయతీకి వెళ్లేవారికి ప్రస్తుతం ఉన్న బోర్డు సరిగ్గా కనిపించకపోవడంతో తాను ముందుకు వచ్చి తన సొంత ఖర్చులతో రెండు చోట్ల స్వాగత బోర్డులను ఏర్పాటు చేసినట్లు రాఘవేందర్ నాయక్ తెలిపారు. రాఘవేందర్ నాయక్ తీసుకున్న ఈ నిర్ణయం పట్ల సింగమ్మగూడ గ్రామపంచాయతీ తండావాసులతోపాటు పలు తండాల ప్రజలు రాఘవేందర్ నాయక్ ను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమలో బాబ్య నాయక్, సీత నాయక్, శ్రీను నాయక్, రమేష్ నాయక్, తరుణ్, దశరథ్, చింటు, వినోద్, చిరుత యువకులు పాల్గొన్నారు.

## వనపర్తి డిపోలో ఆర్టీసీ కార్మికుల పిల్లలకు వ్యాసరచన పోటీలు



**వనపర్తి రాజీవ్ చౌక్ , మేజర్ న్యూస్ :** జిల్లా కేంద్రంలోని ఆర్ టి సి బస్సు డిపోలో లక్షే లక్ష్యంలో భాగంగా వనపర్తి ఆర్టీసీ డిపో మేనేజర్ వేణుగోపాల్ ఆధ్వర్యంలో ఆర్టీసీ కార్మికుల పిల్లలకు ఆర్టీసీ లక్షాన్ని చేరుకోవడానికి ఏ విధమైన నియమాలు పాటించాలి అనే విషయంపై వ్యాస రచన పోటీలను నిర్వహించారు. రెండు కేటగిరిల వారిగా పోటీ నిర్వహించారు. ఈ పోటీలో కేటగిరి 1 నుంచి కండక్టర్ వి ఆర్ కుమార్, వారణాసి కల్పన దంపతుల కుమారుడు అభినవ్ కుమార్ (బీటెక్ ) మొదటి బహుమతి సాధించాడు. ఈ బహుమతిని అడిషనల్ ఎస్పీ, డిఎం చేతుల మీదుగా అందజేశారు. తమ కుమారుడికి మొదటి బహుమతి వచ్చినందుకు తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు.

## ఎంవిఎస్ డిగ్రీ కళాశాలలో నైపుణ్య రంగ కోర్సులు

**మహబూబ్నగర్ మేజర్ న్యూస్ :** ప్రభుత్వ ఎం వి ఎస్ డిగ్రీ కళాశాలలో 2024– 25 విద్యా సంవత్సరానికి వివిధ నైపుణ్య రంగా కోర్సులు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కే పద్మావతి తెలిపారు. కళాశాల ప్రిన్సిపల్ డా: పద్మావతి వివరాలు తెలియజేస్తూ, బి ఏ హెచ్ ఈ పి స్పెషల్– మూడు సంవత్సరాలు, బీఎస్సీ ఫార్మా సేల్స్ మరియు మార్కెటింగ్ మూడు సంవత్సరాలు, బీకాం ఫైనాన్స్ మూడు సంవత్సరాలు ,బి బి ఏ రిటైల్ ఆపరేషన్ మూడు సంవత్సరాలు కోర్సులలో అడ్మిషన్లకై విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈ కోర్సులో చేరిన విద్యార్థులకు డిగ్రీ తృతీయ సంవత్సరంలో స్టైఫండ్తో కూడిన ఇంటర్ షిప్ అందిస్తారు. విద్యార్థుల ప్రతిభ ఆధారంగా వారికి ఉద్యోగ కల్పన కూడా కల్పించబడునని తెలిపారు. ఎం వి ఎస్ ప్రభుత్వ కళాశాలలో 60 సీట్ల చొప్పున విద్యార్థులకు సీట్లు అందుబాటులో ఉంటాయి. ఈ కోర్సులన్నీ ప్రస్తుత సమాజ ఆర్థిక మరియు ఫైనాన్సు రంగాలలో అవసరమైన నైపుణ్యాలను విద్యార్థులు అందిపుచ్చుకునే విధంగా కోరుపు చేయబడినవని తెలిపారు స్పెషల్ మరియు బీకాం ఫైనాన్స్ కోర్సులు మాత్రం కేవలం స్వయం ప్రతిపత్తి ఉంచిన ఎంవీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని అందుబాటులో ఉన్నాయి. ఈ విద్యా సంవత్సరం నుండి బి ఎఫ్ ఎస్ ఐ అనే నైపుణ్య వృద్ధి కోరుచును కూడా డిగ్రీ విద్యార్థులకు అందుబాటులోకి రానుందని తెలిపారు. ఈ కోర్సును ప్రముఖ కంపెనీల యొక్క సౌజన్యంతో వృద్ధి పరుచబడింది. దీనివల్ల విద్యార్థులకు ఉద్యోగం నైపుణ్యాలు పొందుతారు. జిల్లాలోని విద్యార్థులు అందరూ కళాశాలలో అందుబాటులో ఉన్న అన్ని కోర్సులలో అడ్మిషన్ పొందాలని ప్రిన్సిపల్ కోరారు .ఎంవీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విశాలమైన తరగతి గదులు, అధునాతన ప్రయోగశాలలు, కంప్యూటర్ ల్యాబ్ లు, టి.ఎస్.కె.సి.ఎన్.ఎస్.ఎన్.సి.సి కెరీర్ కౌన్సిలింగ్ లైబ్రరీ వంటి మౌలిక వసతులు విద్యార్థులకు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ప్రభుత్వం కల్పించిన ఈ వసతులను ఎం వి ఎస్ కళాశాలలో విద్యార్థులు అడ్మిషన్ పొంది వినియోగించుకోవాలని కళాశాల ప్రధానాచార్యులు డాక్టర్ కే పద్మావతి విద్యార్థులకు సూచించారు.

## కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** అచ్చంపేట నియోజకవర్గంలోని బర్నూర్,లింగాల, వంగూరు, మండలాలకు చెందిన కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు శనివారం ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో పెళ్లి చేసుకున్న ఆడపడుచుకు లక్ష రూపాయలు చెక్కతో పాటు తులం బంగారు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు కార్యకర్తలు కళ్యాణ లక్ష్మి పాల్గొన్నారు.

## షాపు లైసెన్సులు తీసుకొని పట్టణాభివృద్ధికి సహకరించాలి

### - మున్సిపల్ కమిషనర్ నరేష్ బాబు



**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** నాగర్ కర్నూల్ మున్సిపాలిటీ పరిధిలో ఉన్న వాణిజ్య షాపులకు సంబంధించిన లైసెన్సులు తీసుకొని పట్టణ అభివృద్ధికి వ్యాపారస్తులు సహకరించాలని నాగర్కర్నూల్ మున్సిపల్ కమిషనర్ నరేష్ బాబు కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాగర్ కర్నూల్ పట్టణంలో ఉన్న వాణిజ్య షాప్‌ల యజమానులు లైసెన్సులు తీసుకొని వారు తప్పకుండా లైసెన్సులు తీసుకోవాలని కోరారు. ఇ%శీ%దుకు సంబంధించిన నాలుగు టీంలను ఏర్పాటు చేయడం జరిగిందని షాప్‌ల వద్దకు వచ్చే పురపాలక సిబ్బందికి సహకరించి షాప్లకు సంబంధించిన లైసెన్సును తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ యాదయ్య,సానిటరీ ఇన్స్పెక్టర్ మురళి, జూనియర్ అసిస్టెంట్ శివశంకర్, పురపాలక సిబ్బంది ఉన్నారు.

## బదిలీపై వెళ్తున్న ఏఎస్ఐని ఘనంగా సన్మానించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి



**నారాయణపేట టౌన్, మేజర్ న్యూస్ :** జిల్లా మండలం నర్వ పోలీస్ స్టేషన్ చెందిన ఏ ఎస్ ఐ బాలకృష్ణ అటాచ్డ్ టు కోర్టు లైజనింగ్ ఆఫీసర్ గా 2 సంవత్సరాలు విధులు నిర్వర్తించి మహబూబ్ నగర్ జిల్లా, మిడ్జిల్ పోలీస్ స్టేషన్ కి బదిలీపై వెళ్తున్న సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి మహమ్మద్ అబ్దుల్ రఫీ జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్, జూనియర్ సివిల్ జడ్జిలు, పోలీసు అధికారులు ఏ ఎస్ ఐ బాలకృష్ణని ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ... పోలీసులకు, కోర్టుకు కేసుల విషయంలో వారధిలా పనిచేసి బదిలీపై వెళ్తున్నందున అన్ని రకాలుగా సహకరించినందుకు అభినందించారు. ఉద్యోగ జీవితంలో ప్రతి ఒక్కరికి బదిలీలు సర్వసాధారణమని ఎక్కడ వెళ్లిన ఆయురారోగ్యాలతో ఉంటూ ప్రజలకు సేవలు అందించాలని జిల్లా జడ్జ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పిపిలు, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## పేటలో ఏరువాక పండగ సంబరాలు



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** పట్టణమునందు ఏరువాక పండుగ సందర్భంగా కాడెద్దులను రంగురంగుల అలంకరణ చేసి కారింగు తినిపించి ఊరేగింపుగా సత్యనారాయణ స్వామి కమాన్ చౌరస్తా దగ్గర తరలిస్తూ బికేస్ రైతు సంఘ్ చేత ప్రారంభించడం జరిగినది రైతులు ఆనందోత్సవాల నడుమ ఘనంగా జరుపుకొన్నారు. రైతులు, చిన్నారులు, యువకులు ఎంతో ఉత్సాహంతో పాల్గొన్నారు.

# నీట్ లీకేజీ పై సుప్రీంకోర్టు జడ్జితో విచారణ జరిపించాలి

### - బాధ్యులను కఠినంగా శిక్షించాలి - విద్యార్థి సంఘాల నేతల డిమాండ్



**అచ్చంపేట మేజర్ న్యూస్ :**నీట్ పరీక్షను తక్షణమే రద్దు చేయాలని ప్రెస్క్లబ్‌లో విద్యార్థి సంఘాల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు వర్ధ%శీ% సైదులు, ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు సంతోష్, ఎం ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షులు బి మహేష్, ఎస్ ఎఫ్ ఐ డివిజన్ అధ్యక్షులు లక్ష్మణ్ లో కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన నీట్ పరీక్ష లీకేజీ పై తక్షణమే నరేంద్ర మోడీ ప్రభుత్వం స్పందించి నిందితుల పైన కఠినమైనటి చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు నీట్ పరీక్ష రద్దుచేసి మళ్లీ నిర్వహించాలని, ఆయన అన్నారు.దేశ భవిష్యత్తుతో మోడీ చలగాటమాలడం సరికాదన్నారు దేశ భవిష్యత్తు తీర్చిదిద్దే విద్యార్థుల పరీక్షలలో పద్ధతులు వ్యవహారించడం సరైన పద్ధతి కాదన్నారు బిజెపి అధికారంలో ఉన్నంటి రాష్ట్రాల్లోనే ఎందుకు పేపర్ లీకేజీలు అవుతావని వారు ఈ సందర్భంగా ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం కుట్రపూరితంగా పరీక్ష కన్నా ముందే పేపర్ల లీకేజ్ అవుతుంటే తోలు బొమ్మలాడుతున్నట్లుగా వ్యవహారించే తీరు సరైన పద్ధతి కాదని హెచ్చరించారు. దేశంలో మోడీ ప్రభుత్వం విద్యారంగాన్ని గాలికి వదిలేసి మాయల పకీరు మాటలు చెప్పుతూ పూట గడపాలని చూస్తా ఉండడం సరికాదన్నారు. ఇప్పటికైనా నీట్ పరీక్షను రద్దుచేసి బాధ్యులను కఠినంగా శిక్షించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు లేని పక్షంలో డివైఎఫ్ఐ, ఎన్ ఎస్ యు ఐ, ఎస్ఎఫ్ఐ, ఎంఎస్ఎఫ్, సంఘాల ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఉద్యమాన్ని నిర్వహిస్తామని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు మధు, ఎన్ ఎస్ యు ఐ టౌన్ అధ్యక్షుడు లడ్డు యాదవ్, ఎస్ ఎఫ్ ఐ నాయకులు నరేష్ రవి, ఎం ఎస్ ఎఫ్ నాయకులు నవీన్, రాజు, నాయకులు తదితరులు పాల్గొన్నారు

## బతికి ఉండగానే తప్పుడు పత్రాలు సృష్టించి భూమి మార్పిడి జరుపుతున్న అధికారులు



**అమ్రాబాద్ మేజర్ న్యూస్:** ఒక వృద్ధురాలు బతికుండగానే రెవెన్యూ అధికారులు డెత్ సర్టిఫికెట్ జారీ చేశారు అంతేగాక ఆమె పేరు మీద ఉన్న ఒక ఎకరా ఎనిమిది గుంటల భూమిని వేరొకరికి రిజిస్ట్రేషన్ చేశారు బాధితురాలు తెలిపిన వివరాల ప్రకారం నాగర్‌కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం కుమ్మరోనిపల్లికి చెందిన ఎడమ పెద్ద బాల సాయిలమ్మ పట్ట పాసుబుక్ నెంబర్ టీ ఓ 2020040426 పాస్ బుక్ నెంబరు పెద్ద బాల సాయిలమ్మ కు చెందిన భూమి సర్వే నెంబరు 333/అ 1 గల భూమిని ఆ భూమిని పెద్ద బాలసాయిలమ్మ చనిపోయిందని తప్పుడు పత్రాలు సృష్టించి ఆమె కుమారుడు బచ్చయ్య ఆ భూమిని సాగు చేసుకుంటున్నాడు అయితే రైతుబంధు పడలేదని వివరాల్లోకి వెళ్లి తెలుసుకోగా జబ్బు అలివేల పేరుపైన చెప్పు గుర్రాల పెద్దలు ఆమె కుమారుడు దీనికి అంతటికి కారకుడుఈ సర్వే నెంబర్ గల భూమి పేరుపైన రిజిస్టర్ జరిగింది ఆ భూమి వేరే వాళ్ల పైన పట్టా మార్పిడి జరిగిందని తెలుసుకున్నాడు ఎమ్మార్వో ఆఫీస్ దగ్గరికి వెళ్లి విచారించగా బాల సాయిలమ్మ చనిపోయింది కదా ఆమె డెసర్టిఫికెట్స్ సంబంధించిన పత్రాలను తీసుకున్నాడు మా అమ్మ బతికి ఉండగానే ఆమె చనిపోయిందని సర్టిఫికెట్స్ ఎలా ఇచ్చారు అడగగా ఆ సర్టిఫికెట్లు వాళ్లు ఏ ఎవిడెన్స్ పెట్టుకొని పట్టా చేయించుకున్నారు అని తైసిల్దారును అడగగా కొన్ని రోజుల వరకు ఆఫీస్ చుట్టూ తిరిగాడు అప్పుడు తాసిల్దార్ గారు స్పందించి వాళ్లు ఏవైతే పత్రాలు ఆఫీసులో సమకూర్చారు వీళ్లకు నకల్స్ ఇచ్చారు బతికి ఉండగానే చనిపోయినట్లు ఉన్న సర్టిఫికెట్లను తాను తీసుకొని వచ్చినాడు దీనికి అంతటికీ కారణం తాసిల్దారు ఆఫీస్ ఇంటి పేరు కూడా తెలుసుకోకుండా పట్టా మార్పిడి ఎలా చేస్తారు అని బాధితులు అంటున్నారు ఇట్టి భూమికి సంబంధించిన విచా?

# ముదిరాజ్‌ల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

### - 25 లక్షలతో తాలుకా ముదిరాజ్ కమ్యూనిటీ హాల్‌కు భూమి పూజ
### - అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ



**అచ్చంపేట అర్బన్ మేజర్ న్యూస్:** తెలంగాణ ప్రభుత్వం ముదిరాజుల సంక్షేమానికి కట్టుబడి ఉందని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అన్నారు శనివారం అచ్చంపేట పట్టణంలో తాలూకా ముదిరాజ్ కమ్యూనిటీ హాల్ నిర్మాణం కొరకు 25 లక్షలు మంజూరు చేసి భూమి పూజ చెయ్యడం జరిగిందని తెలిపారు ముదిరాజ్ భవనాన్ని మంజూరు చేసి భూమి పూజ చేసిన ఎమ్మెల్యేనీ ముదిరాజ్ సంఘం నాయకులు సన్మానం చేశారు అనంతరం వారు మాట్లాడుతూ రానున్న రోజుల్లో ముదిరాజ్ ల అభివృద్ధికి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు అన్ని వర్గాల ప్రజలకి న్యాయం జరిగే విధంగా చూస్తానని తెలిపారు ముదిరాజ్ లు ఆర్థికంగా ఎదిగేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు కార్యక్రమంలో గోపాల్ రెడ్డి. కాశన్న యాదవ్. పర్వతాలు. వేణుగోపాల్. తదితరులు పాల్గొన్నారు

## పాలెం వ్యవసాయ క్షేత్ర అధికారులు మున్ననూరులో రైతులకు అవగాహన సదస్సు



**అమ్రాబాద్ మేజర్‌న్యూస్:** ఈరోజు అనగా 22 .6.2024 నాకు ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన పాలెం శాస్త్రవేత్తలు డాక్టర్ నలిని డాక్టర్ కె సైదయ్య డాక్టర్ జి ఈశ్వరయ్య మరియు డాక్టర్ వి దివ్యరాణి మున్ననూరు గ్రామంలో ఆముదం సాగు యాజమాన్యం పై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ ప్రాంతంలో ఎక్కువగా ఉంటుంది కాబట్టి పంటల సాగు అనేది చాలా కష్టతరమైనది అని రైతులు తెలిపారు ఈ విషయంపై దృష్టిలో ఉంచుకొని రైతులు ఆముదం సాగులో చేసుకోగలరని ఈ ప్రాంతంలో కోతుల బెడద ఉండదు కాబట్టి సాగు చేయవలసిందిగా శాస్త్రవేత్తలు సూచించడం జరిగింది మరియు తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు కూడా పొందవచ్చని రైతులకు సూచించారు ఆముదం విభాగం వ్యవసాయ ప్రాంతీయ పరిశోధన స్థానం పాలెం శాస్త్రవేత్తలు సేద్య విభాగం ప్రథమసేని ప్రదర్శనలో భాగంగా ఆముదము కంది ఇతర పంటలుగా వేసుకోవాల్సిందిగా రైతులకు సూచించారు అదేవిధంగా ఈ ప్రథమ శ్రేణి ప్రదర్శనలో కావలసిన ఆముదముంకంది విత్తనాన్ని రైతులకు అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు ఏ సీతారాం మరియు ముంతాజ్ బేగం రైతులకు ఆముదము సాగు సంబంధించిన యజమాన్య పద్ధతులకు తెలియజేశారు ఈ కార్యక్రమంలో 25 మంది రైతులు పాల్గొన్నారు

## ఐఐటి వారణాసిలో సీటు సాధించిన వెల్దండ విద్యార్థి



**వెల్దండ మేజర్‌న్యూస్:** మండలపరిధిలోని అల్లంతోటబాయి తండా గ్రామపంచాయతీ కల్యాణ వాగు తండాకు చెందిన రాత్లావత్ ఫణిందర్. ఇటీవల వెలువడిన జేఈఈ అడ్వాన్స్ ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి వారణాసి ఐఐటీ కళాశాలలో సీటు సంపాదించారు. జేఈఈ అడ్వాన్స్ ఫలితాలలో 673 ర్యాంకుతో మొదటి పేస్‌లో సీటు సంపాదించారు. ఫణిందర్ నిరుపేద కుటుంబంలో పుట్టి కొడంగల్ తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలలో పదవ తరగతి పూర్తి చేసి .న్యూ మాస్టర్ మైండ్ కళాశాలలో ఇంటర్ పూర్తి చేశాడు. పేద కుటుంబంలో పుట్టి ఐఐటీలో సీటు సాధించిన ఫణిందర్ ను గ్రామస్తులు స్నేహితులు బంధువులు అభినందించారు

## టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడులలో పిడిఎస్ బియ్యం పట్టివేత



**నారాయణపేటటౌన్ మేజర్‌న్యూస్:** రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో అప్పిరెడ్డిపల్లి గ్రామంలో ఎం. కేశవులు అనే వ్యక్తికి చెందిన సెట్టర్ షాప్ లో 8.60 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం అక్రమ నిల్వ ఉంచినందున పక్క సమాచారంతో టాస్క్ పోర్స్, రూరల్ పోలీసులు దాడులు నిర్వహించి పట్టుకుని పోలీస్ స్టేషన్ కు తరలించి డిప్యూటీ తశీల్దార్ పంచనామా అనంతరం ఎం. కేశవులు పై కేసు నమోదు చేయడం జరిగిందని హెడ్ కానిస్టేబుల్ వెంకటేష్ తెలిపారు.

## విద్యార్థులకు నోట్ పుస్తకాల పంపిణి



**నారాయణ పేట మేజర్ న్యూస్ :** %వీుఖుూ% నిడుగుర్తి పాఠశాలలో నేడు విద్యార్థులకు నోట్ బుక్ పంపిణి చేయడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఇంత వరకు ప్రభుత్వం పుస్తకాలు, యూనిఫర్మ్ పంపిని చేసేధి కాని గత సంవత్సరం నుండి పేద విద్యార్థులకు ప్రయోజనం కల్పించడమే ప్రధన ఉదేశ్యంగా పేద విద్యార్థులు నోట్ పుస్తకలు కొనుకోవడం భారం కారాదూ అనే ఉదేశ్యంతో నోట్ బుక్స్ పంపిని చేయడం జరుగుతుంది అని ప్రతి విద్యార్థి కూడా ఉపాధ్యాయులు ఇచ్చిన ఇంటి పనిని సక్రమంగా ఎప్పటికప్పుడు ఇందులో చేసి వీటికి సర్తకత తీసుకురావాలని అన్నరు. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మారెడ్డి,ఉపాధ్యాయులు పద్మా, సునీత, సుజాత, లియాకత్, ఆంజనేయులు, శ్రీనివాస్ పాల్గొన్నారు .

## పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు



**మాగనూరు మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని నేరడగం గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు శంకరాచారి పాఠశాలను సందర్శించారు. పాఠశాలలో విద్యార్థుల హాజరు శాతాన్ని పరిశీలించి విద్యార్థులను ప్రతిరోజు వచ్చే విధంగా హాజరు శాతాన్ని పెంచాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. అలాగే మధ్యాహ్న భోజన శాలను వంటలను పరిశీలించి విద్యార్థులకు పౌష్టిక ఆహారాన్ని అందజేసే బాధ్యత తీసుకోవాలని అన్నారు. అంగన్వాడి సెంటర్లను సందర్శించి విద్యార్థులు ఆరోగ్యంగా ఉండాలంటే పౌష్టికాహారం అందజేసే విధంగా ఉపాధ్యాయులు చూడాలని దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్సీ ఎల్లా గౌడ్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ టాపర్స్‌కు రిలయన్స్ వారి ప్రతిభా పురస్కారాలు

- రిలయన్స్ ట్రెండ్స్ సౌజన్యంతో విద్యార్థులకు ప్రోత్సాహకాలు
- విద్యార్థులు సదావకాశాన్ని వినియోగించుకోవాలి - ప్రిన్సిపాల్ ఎస్.అనసూయ




**నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** గత విద్యా సంవత్సరం 2023-24 మొదటి సంవత్సరంలో అత్యుత్తమ ప్రతిభ మార్కులతో ఉత్తీర్ణులైన జనరల్, ఒకేషనల్ ఉర్దూ మీడియం విద్యార్థులకు నేడు రిలయన్స్ ట్రెండ్స్ వారి సౌజన్యంతో ప్రతిభా పురస్కారాలు నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.అనసూయ అందజేశా రు. రిలయన్స్ ట్రెండ్స్ చీఫ్ అసోసియేట్ మహ్మద్ బషీర్, డిపార్ట్మెంట్ మేనేజర్ కృతి రాజ్ నేతృత్వంలో ప్రతిభా ఈ పురస్కారాలు అందజేశారు. ఈ సందర్భం గా ప్రిన్సిపాల్ ఎస్. అనసూయ మాట్లాడుతూ రిలయన్స్ దిగ్గజం లాంటి సంస్థలు బడుగు బలహీన వర్గాల విద్యార్థులను ప్రోత్సహించుటలో భాగంగా ఈ కార్యక్రమం ఏర్పాటు చేసినందుకు ధన్యవాదములు తెలుపుతూ, విద్యార్థులు ఈ పోటీ ప్రపంచంలో చదువుతోపాటు, సమాజం పట్ల అవగాహన, నేర్పరితనము, ఎదుటివారిని మెప్పించి, ఒప్పించి మాట్లాడే విధానం ఈ వయసులోనే అలవర్చుకోవాలని అన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చదువుతోపాటు విద్యా, వినయం సమాజంలో బాధ్యతాయుతమైన పౌరుడిగా తీర్చిదిద్దడం వలన ప్రభుత్వ కళాశాలల మనుగడ కొనసాగుతున్నదని ఇట్టి అవకాశాన్ని ప్రస్తుత విద్యాసంస్థల విద్యార్థులు ప్రభుత్వ కళాశాలల్లో అధికంగా ప్రవేశము పొంది ప్రయోజనం పొందాలని ఆకాంక్షించారు. రిలయన్స్ ట్రెండ్స్ సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ, విద్యార్థులు చదువులో రాణించి ఆర్థికంగా వెనుకబడిన వారికి నగదు ప్రోత్సాహకాలను కూడా ఇస్తామని వెల్లడించారు. కళాశాల అభివృద్ధి, అధ్యాపకుల కృషిని అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సీనియర్ లెక్చరర్ బగవేణి నరసింహులు తో పాటు రవి ప్రకాష్, రవీందర్ రెడ్డి, యూనస్, సత్యం, హరిత, శిరీష ,తస్కిన్, హిస్నా , ఖుర్షీద్ బేగం,రాజయ్య, అరుంధతి, ప్రసన్నలక్ష్మి, పరమేశ్వరి, రాణి, గఫూర్ సిద్ధిఖీ, కిరణ్, బోధనేతర సిబ్బంది జూలరీ ప్రవీణ్ కుమార్, మంజుల, కృష్ణయ్య విద్యార్థులు పాల్గొన్నారు.

# జిల్లాస్థాయి క్రీడలకు మాగనూరు ప్రాథమిక పాఠశాల విద్యార్థులు ఎంపిక




**మాగనూరు మేజర్‌న్యూస్ :** ఈనెల 21న మక్తల్ మినీ స్టేడియం గ్రౌండ్లో జరిగిన మక్తల్ నియోజకవర్గస్థాయి 4 వ, తరగతిలో ప్రవేశం కొరకు, క్రీడా పాఠశాల ఎంపికలో మాగనూరు ప్రాథమిక పాఠశాల విద్యార్థులు యశ్వంత్ గౌడ్, తిరుమలేష్ పాల్గొని 9 క్రీడ అంశాలలో అసమాన క్రీడా నైపుణ్యతను ప్రదర్శించి , యశ్వంత్ గౌడ్ ద్వితీయ స్థానం, తిరుమలేష్ తృతీయ స్థానం పొంది, జిల్లా స్థాయి క్రీడా పాఠశాల ఎంపికలకు, ఎంపికైనట్లు పాఠశాల ఉపాధ్యాయిని కోచ్ బి. దీప శనివారము విలేకరుల సమావేశంలో తెలిపారు .జిల్లా స్థాయి క్రీడా పాఠశాల ఎంపికలకు ఎంపికైన విద్యార్థులు ఈనెల 29న నారాయణపేట జిల్లా కేంద్రంలో జరుగు జిల్లాస్థాయి క్రీడల్లో పాల్గొంటారని బి. దీప తెలిపారు. జిల్లా స్థాయి క్రీడలకు ఎంపికైన విద్యార్థులకు 9 క్రీడ అంశాలలో మెరుగైన శిక్షణ ఇస్తానని బి. దీప తెలిపారు.జిల్లా స్థాయి క్రీడా పాఠశాల ఎంపికలకు ఎంపికైన విద్యార్థులు యశ్వంత్ గౌడ్, తిరుమలేష్ లను అందుకు కృషిచేసిన బి. దీపను పాఠశాల హెచ్ఎం స్వప్న, ఎంఈఓ వెంకటయ్య, ఉపాధ్యాయ బృందము విద్యార్థులు అభినందించారు.

# నూతన సబ్ స్టేషన్ నిర్మాణానికి భూమి పూజ

- గత ప్రభుత్వ పాలనలో మండలంలో అభివృద్ధి శూన్యం - కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కొత్త కళ్యాణ్ కుమార్



**చిన్నంబావి మేజర్ న్యూస్:** గత ప్రభుత్వ పాలనలో చిన్నంబావి మండలంలో అభివృద్ధి శూన్యం అని నేడు కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలనలో అభివృద్ధి కై ముందడుగు చిన్నంబావి మండల కేంద్రంలోని వెల్లటూరు గ్రామంలో మంత్రి జూపల్లి కృష్ణారావు సహకారంతో నూతన సబ్ స్టేషన్ నిర్మాణానికి భూమి పూజ చేసిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కొత్త కళ్యాణ్ కుమార్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ఎక్సైజ్ మరియు పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు సహాయ సహకారాలతో అభివృద్ధిలో భాగంగా చిన్నంబావి మండలం వెల్టూరు గ్రామంలో విద్యుత్ సమస్యల దృశ్య ఒక కోటి 80 లక్షల రూపాయలతో నూతన సబ్ స్టేషన్ నిర్మాణం చిన్నంబావి మండలంలోని గ్రామాలలో విద్యుత్ సమస్య లేకుండా చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా మహిళా అధ్యక్షురాలు శ్రీలత రెడ్డి , మాజీ మార్కెట్ చైర్మన్ రామచంద్ర రెడ్డి,మాజీ జెడ్పిటిసి కృష్ణ ప్రసాద్ గారు,చిదంబరం రెడ్డి, చిన్నంబావి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బి. చంద్రశేఖర్ యాదవ్, బీచ్ పల్లి యాదవ్ , బాలు యాదవ్ ,మండల నాయకులు తేజా రెడ్డి , రంజిత్ కుమార్, మాజీ సర్పంచులు కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు..

# నీట్ గ్రేస్ మార్కులు రద్దు చేయడం కాదు, పేపర్ లీకేజీపై విచారణ జరిపించాలి

- ఎన్.టి.ఎ ను రద్దు చేయాలి, ప్రస్తుతం ఉన్న వారిని ఎన్.టి.ఎ. బాధ్యతల నుండి తప్పించాలి




**మహబూబ్‌నగర్ మాజీర్‌న్యూస్ :** దేశంలో నీట్ పరీక్ష గందరగోళం పై కేంద్రం గ్రేస్ మార్కులును పోందిన వారి మార్కులు మాత్రమే రద్దు చేసి జూన్ 23న రీ -ఎగ్జామ్ నిర్వహించి, జూన్ 30న ఫలితాలు ఇస్తామని సుప్రీంకోర్టుకు కేంద్రం తెలుపడం కాదని, అసలు పేపర్ లీకేజీపై విచారణ జరిపించాలని కోరుతూ మహబూబ్ నగర్ జిల్లా కేంద్రం లో శనివారం ఎస్ఎఫ్ఐ, ఎంఎస్ఐ, ఏఈఎస్ఎఫ్, పిడిఎస్‌యూ, ఆధ్వర్యంలో వేలాది మందితో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘ నాయకులు ప్రశాంత్, భరత్ అవేస్, రమేష్ లక్ష్మణ్, రాజు సీతారాం మాట్లడుతూ, నీట్ పరీక్ష లీకేజీపై కేంద్రం స్పందించకుండా, ఎవరైతే గ్రేస్ మార్కులు పోందారో వారి స్కోర్ కార్డులు రద్దు చేసి ,వారికి మళ్ళీ రీ -ఎగ్జామ్ నిర్వహించడం అంటే నీట్ అవకతవకలు ప్రక్కదారి పట్టించడమే అని వారు అన్నారు. దీని వల్లన నీట్ ర్యాంకులు తారుమారు అయ్యి గందరగోళం ఎర్పడుతుందని తెలిపారు.నీట్ పరీక్షపై ప్రజలకు అనేక అనుమానాలు ఉన్నాయని వాటిని నివృత్తి చేయకుండా, ఎన్.టి.ఎ ఎకపక్షంగా వ్యవరిస్తుందని అన్నారు. పరీక్ష కంటే ముందు రోజు బీహార్ రాష్ట్రంలో పాట్నాలో 13మందిని పేపర్ లీకేజీ విషయంలో అరెస్టు చేశారని, హర్యానాలో కూడా ఒకే సీరియల్ నెంబర్ కల్గిన ఎనిమిది మంది విద్యార్థులకు టాప్ ర్యాంకులు వచ్చాయని, రాజస్థాన్,గుజరాత్ రాష్ట్రలలో కూడా ఇలాంటి లీకేజీ అంశాలు ముందుకొచ్చాయని వాటిపై విచారణ జరపకుండా కేవలం గ్రేస్ మార్కులు మాత్రమే రద్దు చేసి రీ ఎగ్జామ్ పెట్టడం అంటే నీట్ అవకతవకలు ప్రక్కన పెట్టి విస్మరించడం అవుతుంది అని తెలిపారు. కేంద్రం, బిజెపి పాలిత రాష్ట్రలలో మాత్రమే నీట్ ర్యాంకులు, పేపర్ లీకేజీ ఆరోపణలు ఉన్నాయని వాటిపై తక్షణమే విచారణ జరిపించాలని సుప్రీంకోర్టు నేతృత్వంలో విచారణ జరపాలని డిమాండ్ చేశారు. రీ-ఎగ్జామ్ నిర్వహించి, ఎన్.టి.ఎ.ను రద్దు చేసి. విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రస్తుతం ఉన్న ఎన్.టి.ఎ.చైర్మన్, డైరెక్టర్లను తప్పించాలని వారిపై సిబిఐ విచారణ జరిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు భరత్. ఉపాధ్యక్షుడు నందు. ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర కార్యదర్శి రమేష్ పాల్గొన్నారు.

## ఉపాధ్యాయిని ఔదార్యం

### - 300 మంది విద్యార్థులకు ప్లేట్ల పంపిణీ



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** తెలకపల్లి మండల పరిధిలోని పెద్దూరు గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు సుధాకర్ గౌడ్ తన తండ్రి నాగయ్య గౌడ్ జ్ఞాపకార్థం మండలంలోని పెద్దూరు వట్టిపల్లి గ్రామాలలోని ప్రభుత్వ పాఠశాల, మరియు అంగన్వాడీ కేంద్రాలలో చదివే 300 మంది విద్యార్థులకు భోజన ప్లేట్లను పంపిణీ చేసినట్లు శనివారం తెలిపారు పెద్దూరు గ్రామంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలతో పాటు వట్టిపల్లి గ్రామంలోని ప్రాథమికోన్నత, ప్రాథమిక పాఠశాలలతో పాటు అంగన్వాడి కేంద్రాలలోని చిన్నారులకు భోజన ప్లేట్లను పంపిణీ చేశారు అదేవిధంగా విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు ఈ సందర్భంగా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు దాత సుధాకర్ గౌడ్ కు కృతజ్ఞతలు తెలిపారు.

## కిష్టాపురం గ్రామంలో ఏరువాక సంబరాలు





**ఐజ మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా అల్లంపూర్ నియోజకవర్గం ఐజ మండలం కిష్టాపురం గ్రామం నందు ఏరువాక పౌర్ణమి సందర్భంగా నేడు కిష్టపురం గ్రామ దేవత సుంకులమ్మ అమ్మవారికి గ్రామ ప్రజలు మట్టి కుండ బోనాన్ని తలపై పెట్టుకొని అమ్మవారి చుట్టూ ప్రదక్షణాలు చేసి గ్రామ దేవతకు సమర్పించారు, అనంతరం కుమ్మరి శిరీష రవి దంపతులు మరియు కుమ్మరి గోపాల్ వారి మరియు ఇతర కుటుంబ సభ్యులతో కలిసి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ అమ్మవారికి అభిషేకం చేపట్టిన గ్రామ ప్రజలు, గ్రామ ప్రజలకు మాట్లాడుతూ ఇలాగే మా గ్రామ దేవత నేడు ఏరువాక పౌర్ణమి సందర్భంగా పూజలు చేయడం మాకి సంతోషకరమని గ్రామ ప్రజలు అన్నారు,

## అమ్మపల్లి ప్రభుత్వ పాఠశాలకు విరాళంగా కుర్చీల అందజేత

### - దాతృత్వం చాటుకున్న గ్రామస్తులు



**మాగనూరు మేజర్న్యూస్:** మండలం పరిధిలోని అమ్మపల్లి గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల కొరకు కుర్చీలు లేవని తెలిసిన గ్రామస్తులు కుర్చీలు విరాళంగా సమర్పించారు. గత కొన్ని సంవత్సరాలుగా ప్రభుత్వపరంగా ఎన్ని మౌలిక వసతులు ఆదర్శ పాఠశాలలుగా తీర్చిదిద్దిన ఇంకా వసతుల అరకొర గానే ఉన్నాయని గుర్తించిన గ్రామ యువకులు గమనించి 12 కుర్చీలను విరాళంగా ఇచ్చారు. మానవతా దృక్పథంతో కుర్చీలు ఇచ్చినందుకు ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు గ్రామస్తులకు కృతజ్ఞతలు తెలియజే శారు. ఈ కార్యక్రమంలో జి శ్రీనివాసులు, గోపాల్, వెంకటప్ప, పెద్ద తిమ్మన, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## మెరుగైన వైద్యం కోసం రెండు లక్షల 10వేల

### - ఎల్వోసి అందజేసిన ఎమ్మెల్యే మేఘారెడ్డి

**పెద్దమందడి, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పామిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన కురువ మల్లమ్మ అనే మహిళ అనారోగ్యానికి గురైంది. పేదరికం కారణంగా మెరుగైన వైద్యం చేయించుకోలేక పోవడంతో గ్రామ కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే మేఘారెడ్డి దృష్టికి కురువ మల్లమ్మ ఆర్థిక పరిస్థితి గురించి తీసుకువెళ్లగా తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే మేఘారెడ్డి రూ.2 లక్షల 10వేల ఎల్వోసిని అందజేశారు. ఈ సందర్భంగా బాధితురాలి కుటుంబ సభ్యులు గ్రామ కాంగ్రెస్ నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.

# జిల్లా అభివృద్ధికి అన్ని శాఖల అధికారులు సమిష్టితో కృషి చేయాలి

### - నాగర్కర్నూలు పార్లమెంట్ సభ్యులు డా. మల్లు రవి, నాగర్ కర్నూల్ శాసనసభ్యులు కూచుకుళ్ల రాజేష్ రెడ్డి, అచ్చంపేట శాసన సభ్యులు డాక్టర్ వంశీకృష్ణ





**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్:** శనివారం సాయంత్రం నాగర్ కర్నూలు పార్లమెంట్ సభ్యులు డా. మల్లు రవి, నాగర్ కర్నూల్ శాసనసభ్యులు కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి, అచ్చంపేట శాసన సభ్యులు డాక్టర్ వంశీకృష్ణ లతో కలిసి నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ ను కలవడానికి విచ్చేయగా జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్, పార్లమెంట్ సభ్యులకు పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికారు. అనంతరం కలెక్టర్ ఛాంబర్ లో జిల్లాలోని వివిధ సమస్యల పై కలెక్టర్ తో, నీటిపారుదల వైద్య ఆరోగ్య, విద్య, పౌరసరఫరాలు, విద్యుత్ శాఖల అధికారులతో వారు సమీక్షించారు. ఈ సందర్భంగా వారు అధికారులతో మాట్లాడుతూ, వైద్య రంగానికి ఈ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుంది అని, జిల్లాలోని ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కావలసిన వసతుల ఏర్పాట్ల రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి బడ్జెట్, సిబ్బంది నియామకం అంశాలపై చర్చించి, ఏర్పాటు చేస్తామన్నారు. నాగర్ కర్నూల్ జిల్లాలో 27 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో 340 ఖాళీలను భర్తీ చేసేందుకు ప్రతిపాదనలను సిద్ధం చేయాలని, అందుకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి త్వరితగతిన ఖాళీల నియామకాన్ని పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం నాగర్ కర్నూల్ జిల్లా సాగునీటి ప్రాజెక్టులపై నీటిపారుదల అధికారులతో సమీక్ష జరిపారు. జిల్లాలో కల్వకుర్తి డిండి లిఫ్ట్ ఇరిగేషన్, పాలమూరు రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుల పెండింగ్ లో ఉన్న సాగునీటి ప్రాజెక్టుల పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో ఉన్న ఏఏ ప్రాజెక్టుల్లో ఎంతవరకు పని జరిగిందని, అందుకు పూర్తి చేసేందుకు కావలసిన బడ్జెట్ తదితర అంశాల వారిగా నివేదికలు తయారు చేయాలని, జిల్లాలో సాగునీటి రంగాన్ని అభివృద్ధి చేసేందుకు పెండింగ్ ప్రాజెక్టులను పూర్తిచేసి జిల్లా ప్రజలకు త్రాగునీరు, ప్రతి ఎకరానికి సాగు నీటిని ఇవ్వాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని, అందుకు అనుగుణంగా రాష్ట్ర ఉన్నతాధికారులతో చర్చించి, పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేసేలా ప్రధానంగా జిల్లాలో ప్రాజెక్టు అంశంపై పూర్తిస్థాయి నివేదికలను తయారు చేయాలని నీటిపారుదల శాఖల ఆదేశించారు. మహాలక్ష్మి పథకం ద్వారా జిల్లాలో ఎంత మంది తెల్ల రేషన్ కార్డుదారులు ఉన్నారు. ఇప్పటివరకు ఎన్ని కుటుంబాలకు ప్రభుత్వ సబ్సిడీతో సిలిండర్ అందుతుందని, డీఎస్ఓను అడిగి తెలుసుకున్నారు. ఇంకా ఎన్ని కుటుంబాలకు ప్రభుత్వ సబ్సిడీ ద్వారా సిలిండర్లు అందాల్సి ఉందని, అందుకు పూర్తి నివేదికలను రూపొందించాలని సూచించారు. జిల్లాలో ఇప్పటివరకు ఎన్ని గృహాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందుతుందని, ఇంకా జిల్లాలో లబ్ధిదారులైన ఎన్ని గృహాలకు 200 యూనిట్లు అందించాల్సి ఉందని విద్యుత్ శాఖ అధికారిని అడిగి తెలుసుకున్నారు. జిల్లాలోని అన్ని శాఖల అభివృద్ధి నివేదికలపై అధికారులతో త్వరలో పూర్తిస్థాయి సమీక్షా సమావేశం నిర్వహిస్తామని, అందుకు అనుగుణంగా శాఖల వారీగా సమగ్రస్థాయిలో నివేదికలను రూపొందించి, జిల్లా స్థాయిలో నిర్వహించే సమీక్షకు హాజరు కావాలని వారు కోరారు.

## సుంకులమ్మ,ఈదమ్మ అవ్వ దేవతలను దర్శించుకున్న జెడ్పి చైర్ పర్సన్ సరిత



**గద్వాల మేజర్ న్యూస్** గద్వాల పట్టణంలోని సుంకులమ్మ, ఈదమ్మ దేవతలను జెడ్పి చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జ్ సరిత, మున్సిపల్ చైర్మన్ బి.ఎస్.కేశవ్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఏరువాక పౌర్ణమి సందర్భంగా దర్శించుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ఏరువాక పౌర్ణమి అన్నదాత పండుగ నాగరికత ఎంత ముందుకు సాగిన నాగలి లేనిదే పని లేదని, రైతు లేనిదే పూట గడవదని అలాంటి వ్యవసాయానికి సంబంధించిన పండగే ఏరువాక పౌర్ణమన్నారు. విస్తారమైన వర్షాలతో నదులన్నీ నిండి పంట భూములు సిరిసంపదలతో రైతులు చల్లగా ఉంటేనే రాష్ట్రం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందని, వర్షాలు పుష్కలంగా పడి పంటలు సుభిక్షంగా ఉండాలని, రైతు సంతోషంగా ఉండాలని, గద్వాల ప్రజలు, వివిధ వ్యాపారస్తులు దిన దిన అభివృద్ధితో సంతోషంగా ఉండాలని సుంకులమ్మ, ఈదమ్మ అమ్మవార్లను మనస్ఫూర్తిగా ప్రార్థిస్తున్నాను. రైతన్నల ఇంట పండుగ వాతావరణం వెదజల్లేందుకు సుంకులమ్మ,ఈదమ్మ దేవతల కృప కటాక్షం, ఉండాలని, నడిగడ్డ రైతులందరికి ఏరువాక పౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేశారు. వీరి వెంట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మధుసూదన్ బాబు,లత్తిపురం వెంకట్రామిరెడ్డి, శెట్టి ఆత్మకూరు లక్ష్మణ్,కౌన్సిలర్లు టి.శ్రీనివాసులు, మహేష్, పులిపాటి వెంకటేష్,డిటిడిసి నర్సింహులు, నాగేంద్ర యాదవ్,జనార్ధన్,భాస్కర్ యాదవ్, తుమ్మల నర్సింహులు,నంబర్ నర్సింహులు, కొటేష్, సి.వై అనిల్,రంజిత్,మద్దిలేట్టి,శివ శంకర్, కుమారి నారాయణ,పెద్దపల్లి శివ,బిల్డర్ రామకృష్ణ,రాము యాదవ్, సామి, తదితరులు.

## శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు : జిల్లా ఎస్పీ తోట శ్రీనివాస రావు



**గద్వాల మేజర్న్యూస్:** గద్వాల జిల్లా పరిధిలోని ప్రజలకు పోలీసులు నిరంతరం అందుబాటులో ఉంటూ చట్ట పరిధిలో ప్రజల సమస్యలను పరిష్కారం చేస్తూ ప్రజల భద్రత ప్రధాన లక్ష్య%శీ%గా పని చేస్తామని జిల్లా ఎస్పి తోట శ్రీనివాస రావు ఐపీఎస్ అన్నారు. జిల్లా పోలీస్ ప్రదాన కార్యాలయం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్పి మాట్లాడుతూ జిల్లా పరిధిలోని సామ్యాసుడిని దృష్టిలో పెట్టికోని వారికి భరోసా కలిగించే విధంగా పోలీసింగ్ వుంటుందని, శాంతి భద్రతల విషయంలోను కఠినంగా వుంటామని, ఎవరైన శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే సహించేది లేదని, విద్వేషాలను రెచ్చగోట్టేవారి పట్ల కఠినంగా వ్యవహరిస్తాము అని అన్నారు. మహిళలు రక్షణ కోసం, మహిళలకు వ్యతిరేకంగా జరిగే నేరాల నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపడుతామని, అలగే దొంగతనాల నిరోధానికి మరిన్ని సీసీ కెమేరాలు ఏర్పాటు చేయించడం తో పాటు ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని అందుకు ప్రజల సహకారం కూడా అవసరమని అన్నారు. జిల్లా లో రోడ్డు ప్రమాదాల నివారణకు, ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు చొరవ తీసుకుంటానని అన్నారు. చెడు పనులను ఎవరు ప్రోత్సహించిన ఉపేక్షించేది లేదని ఎస్పీ అన్నారు. ఈ మీడియా సమావేశంలో డీ. ఎస్పీ సత్యనారాయణ పాల్గొన్నారు.

## వాల్మీకి మహర్షి విగ్రహాన్ని ప్రతిష్టించాలని మున్సిపల్ చైర్మన్ కు వినతి



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** వనపర్తి పాత మున్సిపల్ కార్యాలయంలో మహర్షి వాల్మీకి విగ్రహాన్ని వివేకానంద చౌరస్తాలో ఏర్పాటు చేయాలని కోరుతూ వాల్మీకి సంఘం ఆధ్వర్యంలో నాయకులు మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఇందుకు ఆయన సానుకూలంగా స్పందిస్తూ త్వరగా మున్సిపల్ కౌన్సిల్లో తీర్మానం చేస్తామని తెలిపారు. మహర్షి విగ్రహాన్ని ప్రతిష్ట చేయడం జరుగుతుందని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా తెలంగాణ వాల్మీకి సంఘం ఉమ్మడి పాలమూరు జిల్లా కన్వీనర్ మండ్ల దేవన్న నాయుడు, సింగోటం నాయుడు మాట్లాడుతూ గతంలో వాల్మీకి మహర్షి విగ్రహాన్ని కేడిఆర్ నగర్ లోని ఏనుగుల బొంద పార్కులో ఏర్పాటు చేసుకుంటే అప్పటి మంత్రి నిరంజన్ రెడ్డి అసహనం వ్యక్తం చేస్తూ పోలీస్ బలగంతో విగ్రహాన్ని తొలగించి మున్సిపాలిటీ కార్యాలయంలో పడేశారని, అహంకార పూరిత వ్యవహారాలకు పూనుకొని బీసీ సామాజిక వర్గాలను అణిచివేయాలని కుట్ర కుతంత్రాలతో నియంతల వ్యవహరించిన నిరంజన్ రెడ్డికి మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో బీసీల అగ్రహానికి గురై గుణపాఠం చెప్పడం జరిగిందని వారు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి సంఘం జిల్లా నాయకులు గొంది నాగార్జున, మండ్ల రాఘవేంద్ర, ఎద్దుల రవి నాయుడు, ఎర్ర రవి నాయుడు, టి శేఖర్ నాయుడు, విజయ్, వెంకటేష్ నాయుడు, శివకుమార్, బలరాం, టి కళ్యాణ్,టి గణేష్, వాల్మీకి సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దహన సంస్కారాలకు ఎమ్మెల్యే మేఘారెడ్డి ఆర్థిక సాయం



**పెద్దమందడి, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని చిలకటోనిపల్లి గ్రామంలో శుక్రవారం దండు భీమయ్య అనే వ్యక్తి అనారోగ్యంతో మృతి చెందాడు. శనివారం గ్రామంలో అంత్యక్రియలు నిర్వహించారు. మృతుడు భీమయ్య ఆర్థిక పరిస్థితి గురించి ఎమ్మెల్యే మేఘారెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తూడి శ్రీనివాస్ రెడ్డి ల దృష్టికి తీసుకువెళ్లగా తక్షణమే స్పందించిన వారు మృతుని అంత్యక్రియల కోసం రూ.5వేలు పంపించారు. గ్రామ నాయకులు డీలర్ శ్రీనివాసులు , ఎం.లక్ష్మి నారాయణ, పాలమూరు కొండయ్య, ఎం. రాములు , ఎం.నాయుడు కురుమన్న, దండు భీమయ్య , దండు వెంకటేష్, బాజ జానకి రాముడు తదితరులు మృతుని నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఎమ్మెల్యే పంపిన ఆర్థిక సాయాన్ని అందజేసి, అంత్యక్రియల్లో వారు పాల్గొన్నారు.

## మంత్రి వర్గ విస్తరణలో తీన్మార్ మల్లన్న, వాకిట శ్రీహరి, వీర్లపల్లి శంకర్‌లకు అవకాశం కల్పించాలి

### - బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి ఎం.శ్రీనివాస్ సాగర్ డిమాండ్

**మహబూబ్‌నగర్ మేజర్‌న్యూస్:** తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గ విస్తరణలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీలకు పెద్దపీట వేసి, ఎక్కువ మంది బీసీ బిడ్డలను మంత్రివర్గంలోకి తీసుకోవాలని బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడు ఎం .శ్రీనివాస్ సాగర్ ప్రభుత్వాన్ని శనివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. 10 శాతం లేని అగ్రకుల ఆధిపత్యాలకు రెడ్డి,కమ్మ, బ్రాహ్మణ కులాలకు మంత్రి పదవులు ఇచ్చి రాష్ట్రంలోనే అత్యధిక 50 శాతం కలిగిన బీసీ కులాల్లో ముదిరాజ్, మున్నూరు కాపు , రజక ఇలాంటి వెనుకబడిన కులాలకు మంత్రి పదవుల్లో అవకాశం లేకుండా ఆధిపత్యాలకు అగ్ర తాంబూలాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ మంత్రి వర్గ విస్తరణలో అయిన ఇలాంటి వెనుకబడిన కులాలకు ప్రాతినిత్యం ఇస్తూ క్యాబినెట్లో చోటు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ నేపథ్యంలో మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లాలో అత్యధిక జనాభా కలిగిన ముదిరాజ్ వర్గానికి చెందిన మక్తల్ ఎమ్మెల్యే వాకిట శ్రీహరి, అదేవిధంగా ఎమ్మెల్సీగా గెలుపొందిన మున్నూరు కాపు వర్గానికి చెందిన తీన్మార్ మల్లన్న మరియు షాద్ నగర్ ఎమ్మెల్యే రజక కులానికి చెందిన వీర్లపల్లి శంకర్ తదితరుల బీసీ లకు మంత్రివర్గం లో చోటు కల్పించాలని ఆయన కోరారు. మంత్రివర్గంలో భర్తీ చేయవలసిన 6 స్థానాల్లో బీసీలకు అత్యధిక ప్రాధాన్యత కల్పించి మంత్రులుగా ఎక్కువ మందికి అవకాశం ఇవ్వాలని శ్రీనివాస్ సాగర్ కోరారు.

## భార్య చేతిలో భర్త హతం కేసు నమోదు : ఎస్సై బి. నరేష్





**తెలకపల్లి మేజర్ న్యూస్ :** తెలకపల్లి భార్య చేతిలో భర్త మృత్యు వాత పడిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది స్థానిక ఎస్సై బి నరేష్ అందించిన వివరాల ప్రకారం మండల పరిధిలోని అనంతసాగర్ గ్రామానికి చెందిన బెల్లె శ్రీను(48) మద్యానికి బానిసగామారి నిత్యం భార్యతో గొడవ పడుతూ ఇబ్బందులకు గురి చేసేవాడని ఈనెల 21న శుక్రవారం రాత్రి మద్యం తాగి వచ్చి భార్యతో ఘర్షణ పడగా అతని భార్య బెల్లె రాములమ్మ ఘర్షణలో మృతుని తలపై రోకలిబండతో కొట్టగా మృతుని తలకు బలమైన రక్త గాయమై మరణించినట్లు ఎస్సై తెలిపారు. మృతుని కుమారుడు శివ శనివారం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై బి నరేష్ తెలిపారు

## యువతి అదృశ్యం కేసు నమోదు : ఎస్సై బి నరేష్



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** తెలకపల్లి యువతి అదృశంపై కేసు నమోదు చేసిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది ఎస్సై బి నరేష్ అందించిన వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన కృష్ణవేణి(21) ఈనెల 18 న తెల్లవారుజామున ఇంట్లో ఎవరికీ తెలియకుండా వెళ్లిపోయిందని తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు వెతికినా ఫలితం లేకపోవడంతో యువతి తల్లి పానుగంటి రాములమ్మ శనివారం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై బి నరేష్ తెలిపారు.

## రైతులకు ఏకకాలంలో 2 లక్షల రుణమాఫీ చారిత్రక నిర్ణయం

### - 2018 డిసెంబర్ 12 నుంచి 2023 డిసెంబర్ 9 మధ్యకాలంలో లోన్ తీసుకున్న రైతులు అర్హులు

### - మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రాజప్ప గౌడ్, మండల కాంగ్రెస్ యువజన అధ్యక్షులు పల్లె సురేష్



**కృష్ణ మేజర్ న్యూస్ :** రైతులకు ఏకకాలంలో 2 లక్షల రుణమాఫీ చేస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించడం పట్ల మండల కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన మాట నిలపెట్టుకున్నదని మండల అధ్యక్షులు రాజప్ప గౌడ్ , యువజన అధ్యక్షులు పల్లె సురేష్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా శుక్రవారం నిర్వహించిన మంత్రిమండలి సమావేశంలో మంత్రి మండలి ఆమోదం మేరకు ఏక కాలంలో 2 లక్షల రూపాయల రైతు రుణ మాఫీ పై తీసుకున్న నిర్ణయం చారిత్రక నిర్ణయమని తెలిపారు. 2022 డిసెంబర్ లో ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం ఇప్పుడు రైతులకు ఏక కాలంలో 2 లక్షల రైతు రుణ మాఫీ పై కాంగ్రెస్ ప్రభుత్వ నిర్ణయం సంతోషకరమని ఇది కేవలం సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వానికే మాత్రమే సాధ్యమని అన్నారు. 2018 డిసెంబర్ 12 నుంచి 2023 డిసెంబర్ 9 తేదీ వరకు మధ్యకాలంలో రుణాలు తీసుకున్న రైతులు రుణమాఫీకి అర్హులని అన్నారు. ఆగస్టు 15 తేదీ లోపు రుణమాఫీ చెల్లింపు ప్రక్రియ పూర్తి కానున్నట్లు తెలిపారు. సుమారు 31 వేల కోట్లు వెచ్చించి రైతులకు ప్రభుత్వం రుణమాఫీ చేస్తున్నట్లు వారు పేర్కొన్నారు. పదేళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వం రుణ మాఫీ విషయంలో రైతులకు అనేక మాయ మాటలు చెప్పి మోసం చేసిందని గుర్తు చేశారు. వానకాలం సీజన్ సంబంధించి రైతు భరోసా పై ఉపముఖ్యమంత్రి అధ్వర్యంలో మంత్రివర్గం ఉప సంఘం ఏర్పాటు చేసి జులై 15 నాటికి విధివిధానాలు రూపొందిస్తున్నట్లు తెలిపారు. వ్యవసాయం దండగ కాదు పండగని రైతును రాజును చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. ఈ కార్యక్రమంలోఉప సర్పంచ్ ఆంజనేయులు, మైనార్టీ అధ్యక్షుడు సర్ఫరాజ్, శంకర్ గౌడ్, బసంత్ రెడ్డి, ఆశిక్, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీకి మంత్రి వర్గం ఆమోదం

### - హర్షం వ్యక్తం చేసిన కాంగ్రెస్ శ్రేణులు



**మాగనూరు మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో మీడియా సమావేశంలో పాల్గొన్న మాగనూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆనంద్ గౌడ్ మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ చేసిన రైతులకు 2లక్షల ఏకకాల రుణ మాఫీ చేస్తామని చెప్పి నేడు అట్టి వాగ్దానాన్ని నెరవేర్చే కోణంలో నిన్న జరిగిన రాష్ట్ర మంత్రి వర్గ సమావేశం 2లక్షల ఏకకాల రుణమాఫీ సుమారు (31వేల కోట్లు)కి మంత్రి వర్గం ఆమోదం తెలిపి నందుకు తెలంగాణ రైతుల పక్షాన, అందరి ఎమ్మెల్యేల తరుపున రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుమల రేవంత్ రెడ్డికి, మంత్రివర్గ సభ్యులకు ధన్యవాదాలు తెలిపినందున కాంగ్రెస్ శ్రేణులు హర్షం వ్యక్తపరిచామని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు చక్రపాణి రెడ్డి. ఉజ్జెల్లి కృష్ణయ్య. వాకిటి శ్రీనివాసులు. ప్రతాప్ రెడ్డి . పెద్దింటి రాజు.గోవర్ధన్ గౌడ్. బాల్దస్ వేణుగోపాల్.మ్యకలి రాజు. ఉజ్జెలి రాజు. సైగన్నోల మారెప్ప . బాలు గౌడ్ యువజన నాయకులు దండు ఆనంద్. గడ్డం నరేష్. బ్యాగారి మహేష్.టీ. రమేష్ %ణ%.మహేష్. %్గా%.పర్శరాము తదితరులు పాల్గొన్నారు.

## రుణమాఫీ ఆగస్టు 15లోగా చెల్లింపు ప్రక్రియ పూర్తి

### - కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బీసం చెన్నయ్య సాగర్





**నర్వ మేజర్ న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అధ్యక్షతన శుక్రవారం రోజు జరిగిన మంత్రివర్గ సమావేశం నందు రెండు లక్షల రుణమాఫీకి ఆమోదం తెలిపినందున, మక్తల్ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి ఆదేశానుసారం నర్వ మండల కేంద్రంలో శనివారం రోజు రెండు లక్షల రుణమాఫీ చేసిన విషయాన్ని గురించి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బీసం చెన్నయ్య సాగర్ ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ మీడియా సమావేశంలో అధ్యక్షులు చెన్నయ్య సాగర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఎనిమిది నెలల క్రితం ఇచ్చిన మాట ప్రకారం రెండు లక్షలు ఏకకాల రుణమాఫీకి సుమారు 31 వేల కోట్లకి మంత్రివర్గం ఆమోదం తెలిపినందుకు నర్వ మండల రైతుల పక్షాన ఎమ్మెల్యేలకు, మంత్రివర్గ సభ్యులకు, మన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. రైతు రుణమాఫీకి 12 తారీకు 12వ నెల 2018 నుండి 9 తారీకు 12వ నెల 2023 మధ్యకాలంలో రుణము తీసుకున్న రైతులు అర్హులు అని తెలిపారు. ఇట్టి రుణమాఫీ ఆగస్టు 15లోగా చెల్లింపు ప్రక్రియ పూర్తి చేయనున్నట్లు తెలియజేశారు. ముఖ్యమంత్రి నిర్ణయాన్ని హర్షిస్తూ నర్వ మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా దగ్గర బాణసంచా కాలుస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి నర్వ మండల కాంగ్రెస్ పార్టీ తరపున అధ్యక్షులు చెన్నయ్య సాగర్ ఉపాధ్యక్షులు శరణప్ప ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు ఎం రవీందర్ రెడ్డి, శివాంత్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి అయ్యప్పరెడ్డి, వి వెంకటేశ్వర రెడ్డి, రాజారెడ్డి, బీసం రవికుమార్, మహేష్, సహాయ కార్యదర్శి సుదర్శన్ గౌడ్, యాంకి రాము, డబ్బా నర్సింలు, బాబులు, రాజారెడ్డి, వెంకట రాములు, నారాయణరెడ్డి, అశోక్ గౌడ్, వెంకటయ్య, విష్ణువర్ధన్ రెడ్డి, సంజీవరెడ్డి, కురుమారెడ్డి, శేఖర్, తదితర కాంగ్రెస్ పార్టీలో నాయకులు పాల్గొన్నారు.

## వైస్ చైర్మన్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసిన అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు





**ఐజ మేజర్ న్యూస్ :** జోగులంబ గద్వాల జిల్లా అల్లంపూర్ నియోజకవర్గం ఐజ అయిజ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ మాల నరసింహులు సొంత అన్న మాల మునిస్వామి నిన్న మధ్యాహ్నం ఒంటిగంట సమయంలో అకాల మరణం చెందారు, ఇట్టి విషయం తెలుసుకున్న అల్లంపూర్ శాసనసభ్యులు విజయుడు వైస్ చైర్మన్ మాల నరసింహులు ఇంటి కి వెళ్లి మాల మునిస్వామి భౌతిక కాయానికి పూలమాలవేసి వారి కుటుంబ సభ్యులను పరామర్శిస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు, అల్లంపూర్ శాసనసభ్యులు విజయుడు వెంట ఐజ మున్సిపాలిటీ చైర్మన్ చిన్న దేవన్న,బి అర్ ఏస్ పార్టీ సీనియర్ నాయకులు పటేల్ విష్ణువర్ధన్ రెడ్డి,సింగిల్ విండో అధ్యక్షుడు మధుసూధన్ రెడ్డి,సింగిల్ విండో డైరెక్టర్ (సింగిల్ విండో మాజీ అధ్యక్షుడు) సంకపురం రాముడు, ప్రజా ప్రతినిధులు కౌన్సిలర్లు టిఆర్ఎస్ నాయకులు తదితరులు హాజరయ్యారు,

# అభివృద్ధే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం




**మక్తల్ మేజర్ న్యూస్ :** మక్తల్ మండల కేంద్రంలో ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ఆదేశాల మేరకు మక్తల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మక్తల్ మండల అధ్యక్షుడు గణేష్ కుమార్ పట్టణ అధ్యక్షుడు రవికుమార్ ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు గణేష్, రవికుమార్ మాట్లాడుతూ... మన రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి మంత్రివర్గ సభ్యులకు మక్తల్ పట్టణ మండల కాంగ్రెస్ పార్టీ పక్షాన ధన్యవాదాలు తెలుపడం జరిగిందని అన్నారు, అందులో ప్రధానంగా ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీని చేయడం మరోసారి రైతులకు పేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడు అండగా ఉంటుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరోసారి రుజువు చేశారని అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ ధ్యేయం గణేష్, రవికుమార్ అన్నారు. ఈ సమావేశంలో పాల్గొన్న నాయకులు బి .గణేష్ కుమార్, కట్ట సురేష్ కుమార్ గుప్త ,ఏ. రవికుమార్,అబ్దుల్ రెహమాన్, గోలపల్లి నారాయణ ,బోయ వెంకటేష్ ,కున్ని నాగేందర్, పంచలింగాల నాగేష్, అసముద్దీన్, శేఖర్ రెడ్డి, భీమేష్ నాయకులు పాల్గొన్నారు.

# సంవత్సరికం కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు



**మదనాపురం, మేజర్ న్యూస్ :** మదనాపురం మండలం నరసింహపురం గ్రామ కాంగ్రెస్ నాయకులు బక్షి హనుమాన్ రావు, నర్సింగాపురం మాజీ సర్పంచ్ బక్షి భాగ్యలక్ష్మి ల సంవత్సరికం కార్యక్రమంలో చిత్రపటాన్ని సమర్పించి, నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు గోపి స్వామి ,టిసి నాగన్న, మహదేవన్ గౌడ్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉరేసుకుని అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

**నవాబ్ పేట మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కారూర్ గ్రామానికి సమీపంలో 171సర్వే నెంబర్ లో విఠలాచారి (54) తండ్రి లక్ష్మయ్య హైదరాబాద్ నాగోల్ కు చెందిన వ్యక్తి తన పొలంలో ఉరేసుకుని అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన ఘటన వెలుగులోకి వచ్చింది.ఈ ఘటనా స్థలానికి ఎస్సై అభిషేక్ రెడ్డి సిబ్బంది తో వెళ్లి మృతి చెందిన విఠలాచారి భార్య కమ్మరి భాగ్యమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని పంచనామా చేసి పోస్ట్ మార్టం నిమిత్తం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి కి తరలించినట్లు తెలిపారు.భాగ్యమ్మ తన భర్త మృతికి పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి అని భూమి కొనుగోలు విషయంలో నలుగురు వ్యక్తులను ఫిర్యాదు లో పేర్కొన్నారు.భర్త మృతికి గల కారణాలపై పూర్తి స్థాయిలో విచారణ జరిపి నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ సందర్భంగా ఎస్సై అభిషేక్ రెడ్డి మాట్లాడుతూ విఠలాచారి మృతి చెందిన సంఘటన పై దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# సార్వత్రిక పరీక్షల పరీక్ష ఫీజు చెల్లించండి

**మహబూబ్నగర్ మేజర్ న్యూస్ :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో పీజీ మొదటి, రెండవ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు వార్షిక పరీక్షల ఫీజును ఎలాంటి అపరాధ రుసుము లేకుండా జూలై 7వ తారీఖు వరకు ఆన్లైన్ ద్వారా చెల్లించాలని ఎంవీఎస్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కే పద్మావతి, రీజినల్ కోఆర్డినేటర్ డాక్టర్ జి.సత్యనారాయణ గౌడ్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు .పద్మావతి వివరాలు తెలియజేస్తూ ఆన్లైన్ ద్వారా పరీక్ష ఫీజులు చెల్లించాలి అన్నారు. రెండవ సంవత్సరం పరీక్షలు జులై 31 నుండి ఆగస్టు 4వ తారీఖు వరకు, మొదటి సంవత్సరం పరీక్షలు ఆగస్టు 9 నుండి 13 వరకు నిర్వహిస్తారు. పరీక్షలు మధ్యాహ్నం రెండు గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు నిర్వహిస్తారు. పూర్తి వివరాలకు విద్యార్థులు వెబ్సైట్ నుండి వివరాలు పొందవచ్చుని లేదా 7382929609 నంబర్కు సంప్రదించవచ్చని తేలిపారు.

# ఘనంగా ఏరువాక సంబరాలు








**చిన్న చింతకుంట, మేజర్ న్యూస్ :** ఏరువాక పౌర్ణమి పండుగను శనివారం మండల ప్రజలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు.ఆయా గ్రామాల్లోని రైతన్నలు ఉదయాన్నే వ్యవసాయ పనులకు ఉపయోగపడే ఎడ్లను రంగులతో అందంగా అలంకరించి పశువుల చావటిని శుభ్రపరిచి పూజలు నిర్వహించారు.తమ ఇష్టదైవాలకు తీపి వంటలతో నైవేద్యం సమర్పించి సకాలంలో వర్షాలు కురిసి వాగులు, వంకలు పొంగి, పంటలు సమృద్ధిగా పండాలని భగవంతుని వేడుకున్నారు.సాయంత్రం గ్రామాలలో ఏరువాక తాడును తెంపేందుకు రైతన్నలు తమ ఎడ్లతో పోటీపడ్డారు.గ్రామాలలో ఏరువాక పండుగ సంబరాలను ఘనంగా జరుపుకున్నారు.మండల కేంద్రంలో ఎడ్లను అందంగా అలంకరించి శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం నుంచి బ్యాండ్ మేళాలతో పురవీధుల గుండా ప్రదర్శన కొనసాగింది గ్రామ దేవతలను రైతన్నలు నైవేద్యం సమర్పించి సల్లంగా చూడాలని, సమృద్ధిగా పంటలు పండాలని వేడుకున్నట్లు తెలిపారు. అదేవిధంగా మండలంలోని చిన్న వడ్డె మాన్ గ్రామంలో ఏరువాక పౌర్ణమి సందర్భంగా పోటీలను నిర్వహించారు ఈ పోటీలలో గెలుపొందిన గ్రామానికి చెందిన కురువ రాజుకు స్థానిక ఎంపిటిసి వట్టెం స్వప్న శివకుమార్ 2. తులాల వెండి పథకాన్ని అందజేశారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు అమ్రేష్. నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.

**వడ్డేపల్లి మేజర్న్యూస్:** ఏరువాక పౌర్ణమిని శనివారం రైతులు ఆనందోత్సవాల నడుమ ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని పైపాడు వడ్డేపల్లి రామాపురం తనగల ఆయా గ్రామాలలో ఉదయాన్నే రైతులు తమ ఇండ్లలోని ఎద్దులు ఆవులతో పాటు నాగలి ఇతర వ్యవసాయ పరికరాలను శుభ్రం చేసి చక్కగా అలంకరించారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి. పొలాలకు వెళ్లారు. అక్కడ ప్రత్యేక పూజలు చేసి నైవేద్యం సమర్పించారు . గ్రామదేవతలకు పూజలు నిర్వహించారు.సాయంత్రం గ్రామ పురావీదుల గుండా ఎద్దులతో ర్యాలీ నిర్వహించారు. చిన్నారులు యువకులు ఎంతో ఉత్సాహంతో పాల్గొన్నారు . అనంతరం గ్రామ నడిబొడ్డున ఏర్పాటుచేసిన ఏరువాకతాడును తెంచారు.

**ఎద్దుల పోటీలు చేపట్టిన గ్రామస్తులు**

***– బహుమతి ప్రధానం చేసిన ఖాజా మైనద్దీన్***

**మదనాపురం, మేజర్ న్యూస్ :** మదనాపురం మండల పరిధిలోని దుప్పల్లి గ్రామంలో శనివారం ఏరువాక పౌర్ణమి వేడుకలను గ్రామ రైతులు, ప్రజలు ఘనంగా నిర్వహించారు. గ్రామ బస్టాండ్ సమీపంలో నాయకులు ఎద్దుల పోటీలను ప్రారంభించారు. మొదటి విజేతగా ఉద్దోత్తుల శివకుమార్ తండ్రి గోపాల్ నిలిచారు. వనపర్తి జిల్లా కాంగ్రెస్ మైనార్టీ కార్యదర్శి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎండి ఖాజామైనద్ధిన్ మొదటి విజేతగా నిలిచిన శివకుమార్ ఎద్దులకు గ్రామస్తుల ఆధ్వర్యంలో గజ్జల గంటల తాడును అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు, నాయకులు, యువకులు, ప్రజలు పాల్గొన్నారు.

**రాజాపూర్, మేజర్న్యూస్:** దేశానికి అన్నం పెట్టే అన్నదాతలు శనివారం మండలంలోని పలు గ్రామాల్లో ఏరువాక పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఏరువాకపౌర్ణమిని పురస్కరించుకొని రాయపల్లి గ్రామానికి చెందిన పలువురు రైతులు గ్రామ సమీపంలో గల పెద్ద కుంట కట్ట తూము దగ్గర వరుణ దేవునికి ప్రత్యేక పూజలు చేసి వరద పాశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ మడిని, ధాన్యపు ఒడిగా మార్చేందుకు నాగలి కర్రు భూమి పొరలతో చేతులు కలిపిన దినం నేటి దినమన్నారు. మట్టి గట్టితనాన్నితట్టి నలిపి జీవశక్తిగా మార్చేలా ఎద్దుల గిట్టలు తాండవమాడిన రోజిదని అభిప్రాయం వ్యక్తం చేశారు. రైతు భగీరథుడై తెచ్చిన నీళ్ళధార ప్రాణదాతై నేలకు ఊరినింపిన రోజని అన్నారు. మనిషి మనుగడకై తపస్సు చేసి మన్ను, గింజకు అన్నానికి మధ్య మధ్యవర్తిత్వం వహించిన దినమని, ఆకాశంలోని చంద్రుడు పున్నమి రూపం దాల్చి భూమిని కలువ చేసి ముద్దాడిన రోజని అన్నారు. నోరుదాక అన్నం పెట్టే ఏరువాక పున్నమి ఎంతో సంతోషంగా జరుపుకున్నట్లు పలువురు రైతులు సంతోషాన్ని వ్యక్తం చేశారు.

**దేవరకద్ర మేజర్ న్యూస్ :** ఏరువాక పండుగ సందర్భంగా ప్రతి సంవత్సరం ఆనవాయితీగా వస్తున్నటువంటి ఏరువాక పండుగ వేడుకలు ఈ సంవత్సరం కూడా దేవరకద్ర మండల కేంద్రంతో పాటు. మండల పరిధిలోని. వివిధ గ్రామాలలో మరియు అదే విధంగా.కౌకుంట్ల.మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని. పుట్టపల్లి. వెంకటగిరి వెంకంపల్లి పేరుర్ ఇలా తదితర గ్రామాలలో గ్రామస్తులు గ్రామ పెద్దలు ప్రతి ఒక్కరు పాల్గొనరు. ఈ యొక్క ఏరువాక పండుగ ను పురస్కరించుకొని రైతులు రైతన్నలు తమ దగ్గర ఉన్నటువంటి ఎద్దులను తమ బండ్లకు ఉదయం నుండి కలరు వేయించుకొని రంగురంగులుగా తయారు చేసుకుని ఏరువాక తాడును తెంపడానికి సిద్ధంగా తయారై ముస్తాబై. బండ్లపై ఊరేగింపుగా వస్తు తడును తెంపారు. గెలుపొందిన వారికి రెండు తులాల వే0డి కడెంను బిజెపి నియోజకవర్గ నాయకులు కొండ ప్రశాంత్ రెడ్డి. బహుకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు గ్రామ పెద్దలు యువకులు యువ నాయకులు రైతన్నలు పాల్గొన్నారు.

# సేవాలాల్ సేన జిల్లా కన్వీనర్ గా ప్రేమ్ కుమార్ నియామకం



**నవాబ్ పేట మేజర్ న్యూస్ :** సేవాలాల్ సేన మహబూబ్నగర్ జిల్లా కన్వీనర్ గా నవాబ్ పేట మండలానికి చెందిన లావుడియా ప్రేమ్ కుమార్ నాయక్ ను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా నియామక పత్రాన్ని సేవాలాల్ సేన వ్యవస్థాపక అధ్యక్షులు భూక్య సంజీవ్ నాయక్, నేనావత్ అజయ్ నాయక్ , కేతావత్ రాజ్ కుమార్ నాయక్, మాలోత్ సైదా నాయక్,రమేష్ మహారాజ్ చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి జిల్లా కన్వీనర్ గా ఎంపిక చేసినందుకు రాష్ట్ర కమిటీ నాయకులకు అందుకు సహకరించిన జిల్లా మండల నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు తనవంతు కృషి చేస్తానని చెప్పారు.

# దోషులను కఠినంగా శిక్షించాలి - ఐద్వా జిల్లా కార్యదర్శి ఎ. లక్ష్మి



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండలం, మొలచింతల పల్లి గ్రామంలో చెంచు మహిళపై దాడి చేసిన దోషులను కఠినంగా శిక్షించాలని ఐద్వా జిల్లా కార్యదర్శి ఎ. లక్ష్మి డిమాండ్ చేశారు. శనివారం అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ( ఐద్వా ) ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని అంబేడ్కర్ చౌరస్తాలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా కార్యదర్శి ఎ. లక్ష్మి మాట్లాడుతూ.... నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండలం లో మొలచింతలపల్లి గ్రామంలో చెంచు మహిళను అర్ధరాత్రి కాళ్లు చేతులు కట్టేసి కంట్లో కారం చల్లి ప్రైవేట్ భాగాలపై డీజిల్ పోసి కాల్చిన వైనం నేడు సభ్య సమాజం తలదించుకునే విధంగా ఉందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసు వ్యవస్థ గ్రామాలలో తిరుగుతూ మహిళా చట్టాలు ఇతర అంశాల పైన పోలీసులు ప్రజల్ని చైతన్యం చేయవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. బాధిత మహిళ కుటుంబానికి ప్రభుత్వం 10 ఎకరాల భూమి ఇవ్వాలి, 25 లక్షల ఎక్స్గ్రేషియా ఇవ్వాలని, ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని ఆమె ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మహిళ పైన జరిగిన పాశవిక దాడిని ఖండించి, విచారం వ్యక్తం చేశారు. బాధిత మహిళలకు ప్రభుత్వం అండగా ఉండాలని ఇలాంటి పాశవిక దాడులకు , అమానుషంగా ప్రవర్తించిన నిందితులపై వెంటనే సమగ్ర దర్యాప్తు చేసి, కఠిన చర్యలు తీసుకోవాలని వారు అన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా అధ్యక్షురాలు ఉమా , సహాయ కార్యదర్శి సాయిలీల, సభ్యులు సుగుణమ్మ, శివమ్మ, మంగమ్మ లక్ష్మి,చెన్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

## గృహజ్యోతి పథకానికి దరఖాస్తు చేసుకోండి

**లింగాల, మేజర్ న్యూస్:** గృహజ్యోతి పథకానికి అర్హత ఉన్నవారు మరోసారి దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీవో ఆంజనేయులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెలలో గృహజ్యోతి పథకానికి సంబంధించి అనేక మంది లబ్ధిదారులకు జీరో బిల్లులు రావడం జరిగిందని, కొందరికి 200 యూనిట్లలోపు విద్యుత్తు వినియోగించుకున్నప్పటికి వారికి జీరో బిల్లులురాలేదని అలాంటివారు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మండలంలోని ఇతర గ్రామాలకు చెందినవారు ఎంపీడీవో కార్యాలయంలో ఆధార్ కార్డు, రేషన్ కార్డ్, విద్యుత్తు బిల్లుతో పాటు ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న వివరాలను పొందుపరిచి దరఖాస్తు చేసుకోవాలని వివరించారు.

## మరికల్ ఎంపీడీవో కార్యాలయాన్ని తనిఖీ చేసిన అదనపు కలెక్టర్




**మరికల్ మేజర్ న్యూస్:** నారాయణపేట జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్ శనివారం మరికల్ ఎంపీడీవో కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్యాలయ నిర్వహణ తీరును, అధికారులు, ఉద్యోగుల హాజరు రిజిస్టర్ ను ఆయన పరిశీలించారు. అనంతరం కార్యాలయంలోని ప్రజా పాలన ఆన్ లైన్ సర్వీస్ సెంటర్‌లో జీరో విద్యుత్ బిల్లు రాని వినియోగదారుల వివరాలను కంప్యూటర్‌లో ఎలా నమోదు చేస్తున్నారో పర్యవేక్షించారు. వచ్చే నెల నుంచి అర్హులైన వినియోగదారులందరికీ జీరో విద్యుత్ బిల్లు వచ్చేలా సమగ్ర వివరాలన్నింటిని అన్‌లైన్‌లోఅప్లోడ్ చేయాలని సూచించారు. మరికల్ ఎంపీడీవో పావని, కార్యాలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పనిచేయని ట్రాఫిక్ సిగ్నల్



**నారాయణపేట టౌన్, మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రం లోని నర్సిరెడ్డి చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన ట్రాఫిక్ సిగ్నల్ పనిచేయక ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ట్రాఫిక్ సిగ్నల్స్ పనిచేయకపోవడంతో చౌరస్తా వద్ద నాలుగు వైపుల నుంచి వచ్చే ప్రయాణికులు తీవ్ర అయోమయానికి గురవుతున్నారు. అయితే సిగ్నల్ పనిచేయక అటు అధికారులు గానీ ఇటు ప్రజా ప్రతినిధులు గాని పట్టించుకోవడం లేదని విమర్శలు ఉన్నాయి. జిల్లా కేంద్రం కి కర్ణాటక వైపు నుంచి మహబూబ్ నగర్ వైపు, బస్టాండు వైపు నుంచి, దామర గిద్ద రోడ్ వైపు నిత్యం వందలాది వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. అదే చౌరస్తా వద్ద ఉదయం నుంచి రాత్రి వరకు నిత్యం రద్దీ ఉండడంతో రాకపోకలు సాగించడానికి చౌరస్తా వద్ద ట్రాఫిక్ సిగ్నల్స్ పనిచేయక వాహనదారులు ప్రజలు ప్రతి రోజు నానా ఇక్కట్లు పడుతున్నారు. అక్కడే విధులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ పోలిస్ లు ప్రజ సమస్యలు గాలికి వదిలి కేవలం ట్రాఫిక్ చాలన్ కొడుతూ కాలక్షేపం చేస్తూన్నారని ప్రజలు అవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ట్రాఫిక్ సిగ్నల్స్ తిరిగి పునరుద్ధరించాలని వాహనదారులు ప్రజలు కోరుతున్నారు.

## ప్రజా పాలన సేవా కేంద్రాల ద్వారా ప్రజా పాలన దరఖాస్తుల సవరణ



**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన ద్వారా సేకరించిన దరఖాస్తులలో సవరణలు చేయాలనుకున్న దరఖాస్తు దారులు ప్రజా పాలన సేవా కేంద్రాల ద్వారా చేసుకోవాలని జిల్లా కలెక్టర్ బి.విజయేందిర బోయి తెలిపారు.గ్రామీణ ప్రాంతాలకు సంబందించి ఎం.పి.డి. ఓ కార్యాలయాల్లో,పట్టణ ప్రాంతాల్లో మున్సిపాలిటీ కార్యాలయాల్లో ప్రజా పాలన సేవా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. గృహ జ్యోతి,మహ లక్ష్మి పథకాల కు సంబంధించి ఆధార్ కార్డు,రేషన్ కార్డు,గ్యాస్ సిలిండర్ వివరాలు రసీదు,విద్యుత్ బిల్లు సమర్పించి ప్రజా పాలన సేవా కేంద్రాల్లో ప్రజాపాలన దరఖాస్తులలోసవరణచేసుకోవచ్చని ఆమె ప్రకటనలో పేర్కొన్నారు.

### జిల్లాలోని రైతులకు సాగునీరు ఇవ్వడానికి ఉన్న

# ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి

- ఉపాధ్యాయులు సమయపాలన పాటించి పాఠశాలలకు హాజరు కావాలి
- డీఈవో, ఎంఈవోల పర్యవేక్షణ తప్పనిసరిగా పాఠశాలలపై ఉండాలి
- జిల్లాలో పెండింగ్‌లో ఉన్న సబ్ స్టేషన్ల నిర్మాణాలను వెంటనే పూర్తి చేయాలి
- వైద్యాధికారులు నిర్లక్ష్యాన్ని వీడి... పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి
- అధికారుల సమీక్ష సమావేశంలో మంత్రి జూపల్లి ,ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి





**వనపర్తి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** జిల్లాలోని రైతులకు సాగునీరు ఇవ్వడానికి అధికారులు తమకు ఉన్న పూర్తి అధికారాలను ఉపయోగించుకోవాలని రాష్ట్ర ఎక్సైజ్,పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదేశించారు. శనివారం వనపర్తి జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో కలెక్టర్ ఆదర్శ్ సురభి, ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి తో కలిసి విద్యా, వైద్య, విద్యుత్, నీటిపారుదల శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

– **విద్యా శాఖ :** ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులు ప్రతి ఒక్కరూ విధులకు సమయానికి హాజరు కావాలని, ఉపాధ్యాయుల హాజరుపై జిల్లా విద్యాధికారి, లేదా మండల విద్యాధికారి తప్పనిసరిగా పర్యవేక్షణ ఉంచాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులందరికి పాఠ్య పుస్తకాలు, ఏకరూప దుస్తులు సకాలంలో పంపిణీ చేయాలని, వీటి విషయంలో నిర్లక్ష్యం ప్రదర్శించవద్దని సూచించారు. అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమం కింద ఎంపికైన అన్ని పాఠశాలల్లో పనులు వేగంగా పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ ఆధికారులకు, ఇంజనీరింగ్ అధికారులను అదేశించారు.

– **విద్యుత్ :** జిల్లాలో పెండింగ్ లో ఉన్న సబ్ స్టేషనలపై విద్యుత్ అధికారులతో మంత్రి ఆరా తీశారు. 2017-18 లో శాంక్షన్స్ పూర్తి అయి నేటికీ ప్రారంభనికి నోచుకోకపోవడానికి గల కారణాలపై అధికారులను ప్రశ్నించారు. దీనిపై అధికారులు స్పందిస్తూ (రైట్ అఫ్ ఏ) అభ్యంతరాల కారణంగా పనులు ఆలస్యం అవుతున్నాయని చెప్పారు. మొత్తం జిల్లాలో 13 సబ్ స్టేషన్లు కొత్తవి మంజూరు కాగా 6 సబ్ స్టేషన్లకు పని నడుస్తోందని, 4 సబ్ స్టేషన్లకు పనులకు టెండర్లు పిలిచే దశలో ఉన్నాయని, ఇంకా రెండు సైట్స్ హ్యాండ్ ఓవర్ దశలో ఉన్నాయని, మరొకటి న్యాయస్థానంలో కేసులో ఉందన్నారు. గృహజ్యోతి కింద జిల్లాలో కేవలం 63 వేల మందికి మాత్రమే లబ్ది జరిగిందని, మిగతా వారి పరిస్థితి ఏంటని మంత్రి ప్రశ్నించారు. దానికి అధికారి స్పందిస్తూ ప్రజాపాలన లో దరఖాస్థుల్లో సమస్యలు కారణంగా ఆలస్యం అవుతోందని చెప్పారు.

– ***వైద్యాధికారులు నిర్లక్ష్యాన్ని వీడాలి : ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి***

ఆస్పత్రులకు అత్యవసర సేవల కోసం వచ్చే బాధితులకు రెఫర్ చేసే సంస్కృతికి వైద్యాధికారులు స్వస్తి పలకాలని ఎమ్మెల్యే మేఘా రెడ్డి అన్నారు. అత్యవసరంగా ఆస్పత్రులకు వచ్చే వారికి వేగంగా చికిత్స అందించాలన్నారు. ఆస్పత్రికి వచ్చే రోగుల విషయంలో సిబ్బంది ఏ మాత్రం అలసత్వం ప్రదర్శించడానికి వీళ్లేదని సూచించారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసూతి, శిశు మరణాలపై ఎమ్మెల్యే ఆరా తీశారు. అంతేకాకుండా వనపర్తి ప్రభుత్వ జనరల్ ఆస్పత్రల్లో ఉన్న విలువైన చికిత్స పరికరాలను సక్రమంగా నిర్వహణ చేసుకోవాలని, నిరుపయోగంగా ఉన్న వాటిని ఉపయోగంలోకి తేవాలని చెప్పారు.



– **నీటి పారుదల :** జిల్లాలోని రైతులకు సాగునీరు ఇవ్వడానికి అధికారులు తమకు ఉన్న పూర్తి అధికారాలను ఉపయోగించుకోవాలని మంత్రి చెప్పారు. కాలువల్లో జమ్ము ఉండడానికి వీళ్లేదని, వెంటనే డీ సెల్టింగ్ ప్రక్రియ పూర్తి చేయాలని చెప్పారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ... జిల్లాలో మొత్తం 70 మినీ లిఫ్ట్ లలో మోటార్లు పని చేయడం లేదని దృష్టికి వచ్చిందని వాటిపై చర్యలు తీసుకోవాలని అన్నారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.... అధికారులతో శాఖల వారీగా ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు. సమావేశంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ నగేష్, మున్సిపల్ చైర్మన్ పుట్టపాకుల మహేష్, ఎంపిపి కిచ్చారెడ్డి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిని కేటాయించాలి

### - తెలంగాణ ఉద్యమకారుడు రుద్రసంద్రం రామలింగం



**మక్తల్ మేజర్ న్యూస్ :** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఎనిమిది నెలలు గడుస్తున్నా ఇప్పటివరకు తెలంగాణలో విద్యాశాఖకు మంత్రిని కేటాయించక పోవడంలో ప్రభుత్వం యొక్క అంతర్యం ఏమిటని ఎక్సైజ్ శాఖ పై ఉన్న ప్రేమ విద్యాశాఖ పై ఎందుకు లేదని తెలంగాణ రాష్ట్రంలో విద్యా వ్యవస్థ కుంటుపడే విధంగా ఉంది అని ప్రభుత్వం ఇప్పటివరకు ఎందుకు విద్యాశాఖకు మంత్రిని కేటాయించలేక పోయిందో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ విద్యార్థులకు మేధావులకు చెప్పాలని రామలింగం డిమాండ్ చేశారు అదేవిధంగా విద్యా వాలంటరీలను కూడా వెంటనే నియమించాలి అని ఈ రాష్ట్ర ప్రభుత్వం డి.యస్.సి పరీక్షలు నిర్వహించి ఫలితాలు వచ్చేసరికి పూర్తిగా ఎక్కువ సమయం పడుతుంది కాబట్టి ఈ విద్యా సంవత్సరం విద్యార్థులకు న్యాయం జరగాలంటే ఏకోపాధ్యాయ పాఠశాలలో బోధన కుంటుపడే విధంగా ఉందని అన్నారు. రాష్ట్రంలో వెంటనే విద్యా వాలంటరీ వ్యవస్థను పునరుద్ధరించి వారికి 25 వేల జీతం ఇచ్చి వారిని విధుల్లోకి తీసుకోవాలని రామలింగం రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు

విలేకరులు కావలెను
సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక
సూర్య
లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు
మహబూబ్‌నగర్ జిల్లా :
హన్వాడ, అడ్డాకుల, భూత్పూర్, మూసాపేట, కౌకుంట్ల
ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757